గోల్కొండ వార్తిక

Estd. 1926 102082 సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No. H 92

సంపుటి 19 సంచిక: 103 హైదరాబాదు, శనివారం 23-4-1966 4 పేజీలు 7 పైసలు

ఎరువుల పంపకం విధాన పరిశీలన

హైదరాబాదు ఏప్రిల్ 22

ఎరువుల పంపకం విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఎరువుల పంపకం బాధ్యత ప్రయివేటు సంస్థలకుగూడా ఇవ్వబడుతుంది. ఇప్పుడు ఎరువులలో చాలా భాగం సహకార సంస్థలు పంచుతున్నాయి. ఈసంవత్సరం 15 లక్షలటన్నుల ఎరువులు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాని కోరింది. గతం సంవత్సరము ఆరు లక్షల టన్నుల ఎరువుల సరఫరా చేయునని కోరగా కేంద్రం 8న్నర లక్షల టన్నుల ఎరువుల సప్లయి చేసింది.

శ్రీ సాయిబాబా ప్రసన్న : శుభవార్త!

ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్కులు

హైదరాబాద్ పురభవనంలోరిక్షాపై కొద్దిరోజులవరకు ఉందురు. హోటల్ బృందావనము రూమ్ నంబరు 48, టెలిఫోన్ 44681

వీరు ఆత్మశక్తిచేత ముఖంచూచి అద్భుతముగా జ్యోతిష్యం చెప్పగలరు. హస్తము, జాతకము ప్రశ్నాయుట చూచి చెప్పుటలో పేరుగాంచియున్నారు. వీరి ప్రత్యేకత దుష్టగ్రహ సర్వవ్యాధులకు శాంతిచేయుటలో ఆరితేరిన నిపుణులు. వీరి ఆత్మశక్తిచేత తనచేతి నుంచి దైవప్రసాదం విభూది ఇవ్వటంలో సందేహం లేదు.

ఆర్థికస్థితి మరికొంతకాలం కొనసాగింపు

పశుసంవర్ధకశాఖ అధికార్లు విల్పారి ఈనెల 17 న వార్షిక సంక్షేమ దినాన్ని జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ఈశాఖ డైరెక్టర్ వి. కృష్ణారావు అధ్యక్షతవహించారు. శ్రీమతి లీలావతి కృష్ణారావు బహుమతుల వంచారు.

భద్రతా సమితి తీర్మానం ప్రకారం కాశ్మీర్ వివాద పరిష్కారం

సెంటో కూటమి విదేశాంగ మంత్రుల సమావేశ సూచన

అంకారా, ఏప్రిల్ 22

సెంటో కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం భారత పాకిస్తానులు యుద్ధానికి దిగటం విచారకరమని ప్రకటిస్తూ, రెండుదేశాలూ కాశ్మీరు సమస్యను సమర సభావంతో పరిష్కారం చేసుకొంటాయన్న ఆశాభావాన్ని వెలిబుచ్చింది.

రెండురోజుల సమావేశం జరిగిన తర్వాత విదేశాంగ మంత్రులు సంయుక్త ప్రకటనను విడుదలచేశారు.

కాశ్మీర్ సమస్యా ప్రస్తావనపై పరాభిప్రాయంతేశ, సంయుక్త ప్రకటన విడుదల కొంత ఆలస్యమైంది.

పాకిస్తాను బాధ్యత ఇలపరచే విధంగా కాశ్మీరు సమస్యపై ప్రస్తావన సంయుక్త ప్రకటనలో వుంచాలని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో పట్టుపట్టినట్లు తెలియవచ్చింది.

భద్రతా సమితి 1965 సెప్టెంబర్ 20 న తేదీన అంగీకరించిన తీర్మానం ప్రకారం వివాదం పరిష్కారం కావాలని మూడిస్తే సరిపోతుందని మిగిలిన పక్షులంతా అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అభిప్రాయభేదాలు వ్యక్తమయినా, సమావేశంలో మాత్రం శత్రుభావంగల వాతావరణం లేదు.

సైప్రస్ సంప్రదింపులు జరిగే అవకాశం ఇంకలో వున్నట్లు కనుపించటం లేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, సెంటో సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశం వియత్నాం, రొడేషియా, కాశ్మీర్ సమస్యలూ, మధ్య ప్రాచ్య ప్రాంత సమస్యలూ చర్చించింది.

తమదేశం చేసిన మహాప్రయత్నాలు శత్రువాళ్ళు విడనాడనంటూ పోవాయి బిరబిగి కూర్చుండుటకే ఉపయోగపడ్డాయని రస్క్ చెప్పినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవస్తున్నది.

అమెరికా, బ్రిటన్ ప్రతిధులమధ్య వార్సాలో సంప్రదింపులు జరిగాయనీ, వార్సాలో 129 సమావేశాలు జరిగినా ప్రయోజనం లేకపోయిందనీ, అమెరికా ఎంతకోరినా, ఫలితాలు అంత ఆశాజనకంగా వుండటంలేదనీ రస్క్ అన్నారు.

బ్రిటన్ ప్రపంచ దేశాలనుండి వేరుపడిపోతున్నదనికూడా రస్క్ చెప్పారు.

సెంటో కూటమిలో బ్రిటన్, టర్కీ, పాకిస్తాన్, ఇరాన్‌లు సభ్యులుగా ఉన్నాయి.

.....

సంఘ విద్రోహులకు శిక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 22

75 జిల్లాల వల్లను మైసూర్ రాష్ట్రానికి రవాణాచేయప్రయత్నించినందుకు గడ్వాల్ మొదటి కరగతి మేజిస్ట్రేట్ పెద్దహనుమాన్‌లు మరో 8 మందికి జరుమానాల సాధారణ శిక్షలతను విధించారు. స్వాధీనపరచుకున్నవల్లు అప్పుడేసుకొనబడినవి.

ఈధాన్యం విలువ రు. 85 వందలుంటుంది.

గుజరాత్ ఆదిమవాసుల అగచాట్లు

అహ్మదాబాదు ఏప్రిల్ 22

గుజరాత్‌లోని ప్రతిజిల్లా ఆదిమవాసులు కరువు కారణంగా మలమల మాడిపోతున్నారని రూఢిగా తెలుస్తున్నది.

ఈ జిల్లాకు రెండిన లక్షకుపైగా ఆదిమవాసులు రాని, మర్రి, చింత ఆకుల్నితిని ప్రాణాలు నిలబెట్టుకుంటున్నారని. కొందరు ఎడ్లజతలను, పశువులను రైతులకు అమ్మి కాలము గడపటానికి ప్రయత్నిస్తున్నారని అమ్ముకోలేనివాళ్లు పేర్లు, గడ్డదుంపలుతిని జీవిస్తున్నారు.

ఆదిమవాసుల్లో చాలామంది కరువు ఒడిలో ప్రాణాలు ఉగ్గిబట్టుకోలేక ఆటూఇటూ వెళ్ళిపోతున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది

(యు-పి-యస్-)

ప్రభుత్వోద్యోగుల సహకార స్టోర్స్

1 శాతం తగ్గించే సంకల్పం

హైదరాబాదు, ఏప్రిల్ 22

ప్రభుత్వోద్యోగుల విక్రయ సహకారస్టోర్స్ మేనేజ్‌మెంట్ అంటగ రాలలో తమ డిపోల 15 తగ్గించదలుస్తున్నది. ఇన్ని డిపోల తగ్గించడము వల్ల దాదాపు 150 మంది ఉద్యోగులు నిరుద్యోగం పాలవుతారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం కల్పించుకొని ఉద్యోగులకు అన్యాయంకలుగకుండా చూడాలని వీరి సంఘం అధ్యక్షుడైన కింగ్ కార్యదర్శి తి. ముత్యాలు కోరుతున్నారు.

వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు

వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మార్పిడి గూర్చి పునరాలోచన

హైదరాబాదు, ఏప్రిల్ 22

వ్యవసాయశాఖ డైరెక్టర్ కంట్రోలు నుండి వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మార్చే విషయం రాష్ట్ర ప్రభుత్వము తిరిగి ఆలోచిస్తున్నది.

ఈనెల ఆఖరువరకు వీనిని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మార్చాలని ప్రభుత్వం నిర్ణయించినది. కాని ఈ కేంద్రాల అప్పగింత ప్రభుత్వ పునరాలోచనవల్ల వాయిదా పడినది.

4వ ప్రణాళిక ఆఖరుకు దేశంలో 40వేల ట్రాక్టర్ల తయారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

చతుర్థ పంచవర్ష ప్రణాళిక ఆఖరు నాటికి దేశంలో 40 వేల ట్రాక్టర్లు తయారుకాగలవని, ఇందుమూలముగా వ్యవసాయోత్పత్తి పెంపుదలకు దోహదం కలుగుతుందనీ, ధాన్యం ఉత్పత్తి, సేకరణ మార్కెటింగ్ రంగాలలో సహకార సంఘాలు ప్రముఖ పాత్ర వహించవలసి ఉన్నదనీ, వివిధరాష్ట్రాల మధ్య ధాన్యం వ్యాపారం సహకార సంఘాలద్వారా కూడా నిర్వహించేందుకుగల అవకాశాలను గురించిపరిశీలించాలని ఈవేళ ఇక్కడ ప్రారంభమైన కేంద్ర మార్కెటింగ్ సంఘాల అధ్యక్షులు, ప్రభావ నిరర్థకాధికారుల, రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ల సమావేశంలో కేంద్ర సహకార శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్.డి మిశ్రా తెలియచేశారు. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు.

మునుముందు రసాయన ఎరువుల సంపత్తి ఎక్కువభాగం (నూరింట 75 వంతులు) సహకార సంఘాల ద్వారా జరుగుతుందనీ చతుర్థ ప్రణాళికాలంలోకూడా అహారసంబంధ సహకార మార్కెటింగ్ సంఘాలద్వారా అహారధాన్యాలు సేకరించడానికి కార్యక్రమం ఒకటి రూపొందించడం జరిగిందని కేంద్రమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో తెలియచేశారు.

ఆహార ధాన్యాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ రంగాల అభివృద్ధికి, రసాయన ఎరువులు మొదలయినవని సహకార సంఘాల ద్వారాసంపత్తికి సంబంధించిన వివిధ అంశాలపై ఈ సమావేశంలో తర్కాలు జరుగుతాయి.

ఉచిత, నిర్బంధ విద్యా పథకము

చండీగడ్, ఏప్రిల్ 22

1966-67 విద్యా సంవత్సరంలో పంజాబ్ ప్రభుత్వం 100 ప్రాథమిక పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా అభివృద్ధి పరచదలచిందని, నిర్బంధ విద్యా విభాగం క్రింద 1.76 లక్షలమంది 6-11 సంవత్సరముల మధ్యవయస్కు బాలబాలికలకు ఉచిత విద్యకు వసతులు కల్పించబడుతుందని పంజాబ్ విద్యాశాఖ అధికారులు చెప్పిరి. ఈ విద్యా సంవత్సరానికి మరి 2820 మంది ఉపాధ్యాయులను నియమించటానికి గూడా ఏర్పాట్లు జరిగాయని తెలుస్తున్నది.

(యు-పి-యస్-)

రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మరికొంతకాలం ఆర్థికస్థితి కొనసాగుతుంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేడు రెండున్నర గంటలు ఆర్థికస్థితి భారత రక్షణచట్టాన్ని ఎత్తివేసే విషయమై చర్చించినమీదట తేలిన సారంశమిది.

భారత రక్షణ నిబంధనల ఉపయోగించడం క్రమంగా పదిమళపరచాలని ఈసమావేశంలో ప్రధానముగా నిర్ణయించబడినది. ఈనిర్ణయాన్ని అనుసరించి చేయవలసిన ఏర్పాట్లు గూడా పరిశీలింపబడినవి. కొన్ని నిర్బంధ రాష్ట్రాలలో దేశభద్రతకు సంబంధించిన ప్రత్యేక సమస్యలున్నందున కూడా విషయమై ప్రత్యేకంగా ఆలోచించాలని పేర్కొనబడినది. ఈసందర్భంగా మిజోకొండల ప్రాంతం పరిస్థితి, నాగాల్యాండ్ పేర్కొనబడినవి. మిగతా రాష్ట్రాలలో సాధారణ చట్టాలను శాంతి భద్రతల పరిపాలనకై క్రమముగా వాడుకొనవచ్చును అభిప్రాయము ఈసమావేశంలో వ్యక్తం చేయనైనది. శత్రువుల ఆస్తి, పారరక్షణ లాంటి అంశాలను ప్రత్యేకదృష్టితో పరిశీలించాలన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రులు వ్యక్తపరచారు. వివిధ రాష్ట్రాలలో భారతరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసినవారి విడుదలగూర్చి ఈ సమావేశములో సమీక్షించారు. ఈసమావేశానికి అధ్యక్షత శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు. హోంమంత్రి నందా, రక్షణమంత్రి చవ్వన్, ఆరోగ్యమంత్రి ఫక్రుద్దీన్ అహ్మద్ హాజరయినారు.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర పరిశ్రమలు

కొన్ని పరిశీలనలో ఉన్నాయని కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 22

నాల్గవ ప్రణాళిక కాలములో కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పరచదలచే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ గూడా ఉన్నదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి-సంజీవయ్య తెలిపారు-

పత్రికా ప్రతినిధులతో, మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఇరువయి అత్యశక్తి మరియు అంతకు తక్కువగల ట్రాక్టర్లను సాలీనా 12 వేలు ఉత్పత్తిచేసే కర్మాగారం రోస్లా వేకియా సహకారంతో ఆంధ్రప్రదేశులో ఏర్పరచే విషయం ఆలోచనలో ఉన్నదన్నారు-ఈరాష్ట్రంలో కేబుల్స్ ఫ్యాక్టరీ స్థాపన గూడా పరిశీలనలో కలదు-

రోస్లా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో వెనల్స్ స్టీల్సు కెమికల్స్ కంటేనర్ల తయారుచేసే కర్మాగారం ఏర్పరచే అవకాశం ఉన్నదన్నారు-

హిందుస్థాన్ మెషీన్‌టూల్స్ దేశపు వివిధ భాగాలలోగల తమ యూనిట్లను విస్తరింపజేయబడుతున్నదని గూడా ఈ మంత్రి చెప్పారు-

ప్రభుత్వ విభాగంలోని పరిశ్రమలందు విదేశీ పెట్టుబడిదార్లకు మైనారిటీ షేర్లే ఇవ్వబడుతాయని ఎరువుల పరిశ్రమలందు మాత్రం ప్రత్యేకించి విదేశీ పెట్టుబడిదార్లకు మెజారిటీ షేర్ల సౌకర్యం కల్పించబడినదని కేంద్ర పరిశ్రమల మంత్రి చెప్పారు. కొచ్చిన్, దుర్గాపూర్ నూనెశుద్ధి కర్మాగారాలలో ప్రభుత్వం మెజారిటీ షేర్లనుకల్గి ఉండగలదన్నారు-

పరిశ్రమల విభాగం నుండి ప్రయివేటు విభాగానికి పరిశ్రమలనుమార్చే విషయంలో ప్రభుత్వం కొన్నినియమ నిబంధనలను ఏర్పరచగలదని శ్రీ సంజీవయ్య సూచించారు-

నాగార్జున సాగరులో మోటారు ఛాసిస్‌ల కర్మాగారం

శ్రీయుత వి.వి.రాజు, సంజీవయ్య, సంజీవరెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ మోటారు ఛాసిస్‌లు తయారుచేసే కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విషయం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వి.వి.రాజు పరిశ్రమలమంత్రి శ్రీ సంజీవయ్యతో చర్చలు జరిపారు.

ఇటువంటి పరిశ్రమను నాగార్జున సాగర్‌లో ఏర్పాటు చేసే విషయాన్ని వీరిద్దరు రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డి కలిసి చర్చించారు. ఇందుకు కేంద్రం ఇవ్వగల సహాయాన్ని గూర్చి కూడా వీరు చర్చించారు.

లారీలకు, బస్సులకూ, జీపులకూ ఛాసిస్‌లు తయారు చేసే కర్మాగారపు ప్రతిపాదన కేంద్రానికి పంపుతామని శ్రీ రాజు చెప్పారు.

ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం మంజూరీ ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 22

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 1 ఏప్రిల్ 1966 నుండి కరువుభత్యము హెచ్చిస్తూ ప్రభుత్వం శాసన మండలి ఉత్తర్వు నేడు జారీ చేయబడినది. హెచ్చింపబడిన ఈ కరువు భత్యం మే నెల వేతనాలలో చేర్చి ఇవ్వబడుతుంది. నగర అలవెన్సుపై ప్రత్యేక ఉత్తర్వు జారీచేయబడుతుంది.

పెంచివకరువుభత్యం వరాలు:రు.89 వరకు వేతనం ఉన్నవారికి (రు.7) రు. 90నుండి రు. 149 వరకు (రు.18)రు. 150నుండి 209వరకు(రు.16) రు.210 నుండి రు.320 వరకు (రు 20)రు 321 నుండి రు, 899వరకు (రు.25)రు. 400 నుండి రు 600వరకు (రు.30) రు-601 నుండి రు. 1000 వరకు(రు.40)-

ఈ కరువుభత్యం హెచ్చింపు స్థానిక సంస్థలు, ప్రయివేటు పాఠశాలలోని ఉపాధ్యాయులు ఇతర ఉద్యోగులు ప్రభుత్వపారిశ్రామిక సంస్థలలో పనిచేసే పూర్తికాలపు ఉద్యోగులు పూర్తికాలపు వర్క్‌చార్జుడ్ సంస్థలు వామినల్ మస్టర్‌రోల్ వర్కర్లు కాంటెంజెంట్ నుండి చెల్లించే ఉద్యోగులకు వర్తిస్తుంది.

విదేశీ వ్యాపారస్తులు లాభాలను స్వదేశానికి పంపించుకోగలగాలి

అప్పుడేఇండియాలో పెట్టుబడులు పెరుగుతాయని నార్మన్ కిప్పింగ్

న ల హా

లండన్, ఏప్రిల్ 22

భారత దేశంలో పెట్టుబడులుపెట్టే విదేశీ వ్యాపారస్తులు ఆర్జించి లాభాలను తమ స్వదేశాలకు పంపించే అవకాశాలను భారతప్రభుత్వం కల్పించవలసినదంటూ విదేశీ పెట్టుబడులను భారతప్రభుత్వం ఆకర్షించకూడదని అంతర్జాతీయ వాణిజ్య సలహాదారు నార్మన్ కిప్పింగ్ అభిప్రాయం వెలిబుచ్చారు.

లండన్‌లోని భారతీయ వాణిజ్య సంస్థలో ఆయన ప్రసంగిస్తూ విదేశీ వ్యాపారస్తులు తమలాభాలను పంపించుకోలేని స్వాతంత్ర్యం లేనప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ముందుకురారని చెప్పారు.

భారతదేశ ఆర్థికస్థితిని బాగుచేయడానికి జపాన్, ఇటాలీలు, పరిశ్రమలకు ప్రోత్సాహము సహాయము అవసరమని కిప్పింగ్ సలహాఇచ్చారు.

జులైలోగా శాసన మండలి ఎన్నికలు

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు శ్రీ ప్రకాశ్‌కుమార్ ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 2

ఆంధ్ర శాసన మండలిలో ఖాళీ అయిన 80 స్థానాలకు జులై 31లోపల ఎన్నికలు పూర్తవుతాయని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు శ్రీ ప్రకాశ్‌కుమార్ ప్రకటించారు.

స్థానికసంస్థల నియోజకవర్గాలన్నికలు జూన్ మాసాంతంలోగా ఎన్నికలు జరుపుతామని, టీచర్లు, శాసనసభనుండి భర్తీ చేయవలసిన సీట్లకు జులై మాసాంతంలోగా ఎన్నికలు జరుపుతామని వీరన్నారు.

స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి పదిసీట్లకూ, శాసన సభ నుండి 11 సీట్లకూ, ఉపాధ్యాయులూ, గ్రాడ్యుయేట్ల నియోజకవర్గాలనుండి ఏసీట్లకూ ఎన్నికలు జరుగుతాయి, వాలుగుసీట్లకు నామినేషన్ జరుగుతుంది.

4వ ప్రణాళికలో 274 పాలిటెక్నిక్ కళాశాలల స్థాపన

విద్యావకాశాల పెంపుదలకై తీవ్ర కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

దేశంలో వివిధ కళాశాలలలో ఆరోజుకారోజు ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు చేరగోరుతున్నారని ప్రభుత్వానికి తెలుసుననీ, సాధ్యమైనంత మేరకు ఎక్కువ మంది విద్యార్థులకు కళాశాలలలో చేరే అవకాశము కల్పించేందుకు ఈ క్రింది చర్యలు తీసుకున్నారనీ లోకసభలో కేంద్ర విద్యామంత్రి శ్రీ యం.సి. చాగ్లా శ్రీ జస్వంత్ మెహతా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానముగా తెలియజేశారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో మొత్తం 274 పాలిటెక్నిక్ కళాశాలలు నెలకొల్పి మరి 44,000 మంది విద్యార్థులు ఇంజినీరింగ్ శాస్త్రాధ్యయనం కొనసాగించేందుకు అవకాశకల్పిస్తారు 104 జూనియర్ సాంకేతిక పాఠశాలలు నెలకొల్పి పదోతరగతి పూర్తిచేసిన వచ్చిన విద్యార్థులకువృత్తి విద్య సాంకేతిక విద్యలలో శిక్షణఇస్తారు- పదోతరగతి పాఠశాలలో చదువు పూర్తిచేసుకున్నతరువాత స్వతంత్రంగా ఉపాధికల్పించుకోడానికి వీలుగా వ్యవసాయం, వాణిజ్యం, లలిత కళలు, గృహవిజ్ఞానం, సాంకేతికశాస్త్రం వంటివి బోధించే బహుళార్థసాధక పాఠశాలలు మొదలయినవి దేశంలో వివిధ ప్రాంతాలలో నెలకొల్పుతారు- పాఠశాలలలో చదువుపూర్తిచేసిన విద్యార్థులకు వృత్తివిద్యావిషయంలో సలహాలు ఇచ్చేందుకు వివిధ ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి కార్యాలయాలలో ప్రత్యేక 1664 విభాగాలను ఏర్పాటుచేయడము జరిగింది- ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేసే పత్రికలు చిన్నపుస్తకాలు ఈకార్యాలయాలలో విద్యార్థులకు అందజేస్తున్నారు- ఇదే విధంగా విశ్వవిద్యాలయాలలో ఇంకా ఎక్కువమందిని చేర్చుకొనే విషయమై విశ్వవిద్యాలయ గ్రాంట్లసంఘం, నిపుణులసంఘాలు శ్రద్ధగా పరిశీలన జరుపుతున్నాయి- విశ్వవిద్యాలయాలలో చేరాలని నిజంగా ఆసక్తిఉండి, అందుకు కావలసిన శక్తిసామర్థ్యాలుగల విద్యార్థులను మాత్రమే చేర్చుకోవాలనీ, కనీస స్థానాలెన్నో కోర్సులు, సాయంకాలాలలు ప్రారంభించడం ద్వారా విద్యార్థుల రద్దీతగ్గించవచ్చునని ఈ సంఘము సూచించింది.

శ్రీ పి.కె.నమల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ప్రస్తుతం రేడియో సమాచార మంత్రిత్వశాఖ, సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ పి.కె.నమల్ చలనచిత్ర అర్థికసహాయ సంస్థ డైరెక్టరుగా నియమితులయ్యారు. ఇంతకు ముందు శ్రీ పి.పి భగవత్ ఈ సంస్థ డైరెక్టరుగా ఉండేవారు

తప్పు ప్రణాళికల ప్రయోజనంలేదు'

చిన్న రైతులకు ప్రభుత్వ ఋణాలు తప్పక అభించాలని శ్రీకామరాజ్ ఉద్ఘాటన

గుల్బర్గా, ఏప్రిల్ 22

వ్యావసాయికంగా దేశం సుదృఢంగాలేని పక్షంలోపారిశ్రామికంగా పురోభివృద్ధిని సాధించలేదని గతరాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఉద్ఘాటించారు.

పరిశ్రమలు ఎగుమతులపైన ఆధారపడితే దేశంలోని కొందరు ధనవంతులకే ప్రయోజనం. అలాకాకుండా గ్రామాల్లో నివసించే సామాన్యప్రజానీకం జీవనస్థితిగతులు బాగుపడి వారి కొనుగోలుస్థితి మెరుగవుతేతప్ప దేశం బాగుపడదని ఆయన హెచ్చరించారు.

పరిశ్రమలకు అత్యధికంగా పెట్టుబడిపెట్టే బదులు, గ్రామాలను గ్రామాల అభ్యున్నతికి కేటాయించాలని, ప్రభుత్వము ఇస్తున్నఋణాలు సంపన్నవంతులు మాత్రమే చేజిక్కించుకోడం అక్రమమని, బీదరైతులకు సహాయపడలేని ప్రణాళికా పద్ధతి లోపభూయిష్టమైన సభ్యునిగా వామినేట్ చేయబడినాడు దని శ్రీకామరాజ్ విమర్శించారు.

భూమి ఆస్తిలో సంబంధంలేకుండా రైతులకు పాలపరిశ్రమను, కోళ్ళపరిశ్రమకుగాను అప్పులు మంజూరుచేయాలి. ప్రభుత్వం మంజూరుచేసే ఋణవిధానములో మార్పురావాలి. మార్పులేని పక్షంలో రైతులస్థితి ఏనాటికీమారదని శ్రీకామరాజ్ చెప్పారు.

శ్రీ జి. చంద్రశేఖర్

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సహకార యూనియన్ అధ్యక్షులు శ్రీ జి.చంద్రశేఖర్ భారతజాతీయ సహకార యూనియన్ గవర్నింగ్ కౌన్సిల్ ప్రభుత్వం చాలా అంతరాల విధించినదని నిన్న లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఒక వార్త మధ్యనిలకరించారు.

ఈ ఆంక్షలవల్ల తీర్థయాత్రికులు ఒకరోజుకుముందే భారత్‌కు తిరిగిరావలసి వచ్చిందని ఆయన చెప్పారు.

శ్రీ పెన్. వి. కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ స్వర్ణసింగ్ పై అంశం చెల్లడించారు. పాకిస్తాన్‌లోని భారత హైకమీషన్ కార్యాలయము ఈ విషయములో చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆయన అన్నారు.

వెయ్యిమంది నాగాలచే కాల్పుల విరమణ ఉల్లంఘన

ఇంఫాల్, ఏప్రిల్ 22

'ఫెడరల్ గవర్నమెంట్ ఆఫ్ నాగాలాండ్' అనబడుతున్న వ్యవస్థకు చెందిన వెయ్యిమంది సెమీ నాగాలు కాల్పులవిరమణరేఖనుదాటి ఉఖ్రుల్ సబ్‌డివిజన్‌లోకి గత ఐదు రోజులలో చొచ్చుకొని వచ్చారని ఇక్కడికి చేరిన ఒక వార్త ధ్రువీకరిస్తున్నది.

ఈ నాగాలు అనేక రకాల ఆయుధాలతో చొరబడి ఆ ప్రాంతాలలో క్యాంపులు వేశారని, గ్రామస్థులనుండి డబ్బు - ధాన్యం బలవంతంగావసూలు చేస్తున్నారని ఈవార్త తెలుపుతున్నది.

వచ్చే వర్షాకాలములో మళ్ళీఅల్లర్లు రేపాలని ఈ నాగాలు యత్నిస్తున్నట్టు కూడా తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ వ్యవసాయ మంత్రిపై హత్యా ప్రయత్నం

భూపాల్, ఏప్రిల్ 22

మధ్యప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ అర్జున్‌సింగ్‌పై గతరాత్రి రాష్ట్ర సచివాలయం వల్లభవన్ సమీపంలో ఒక అజ్ఞాతవ్యక్తి రివాల్వర్‌తో పేల్చాడు, మంత్రి అపాయాన్ని తప్పించుకోగలిగారు.

మంత్రి తన స్నేహితుని ఇంటికి వెళ్ళి తిరిగివస్తుండగా ఒక వ్యక్తి చేయి ఊపి కారుఆపి బస్తీలోనిదారి ఎటువైపువెడుతుందని అడిగాడు మంత్రి జవాబిస్తుండగా ఆవ్యక్తి రివాల్వర్‌తో మంత్రిని గురిచూసి పేల్చగా గుండు పోయి కారుఅద్దానికి తాకిందని పోలీసులు చెల్లడించారు-

పోలీసులు దర్యాప్తుకొనసాగిస్తున్నారు ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

ప్రపంచబ్యాంకు అధికారులతో అశోకమెహతా చర్చలు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 22

భారత ప్లానింగ్ మంత్రి అశోక మెహతా ఆతని సహచరులు భారత వ్యవసాయ ప్రణాళికకు సహాయాన్నిపంపాదించడంపై ప్రపంచబ్యాంకు అధికారులతో సంప్రదింపులు జరపనున్నారు- వీరు వాషింగ్‌టన్‌లో ఉండే కాలంలో సెక్రటరీ ఆఫ్ స్టేట్ డీన్ రస్క్ యు-ఎస్- సహాయ ప్రభావాధికారి డేవిడ్ బెల్, బహుళ ప్రపంచబ్యాంకు జాన్ సన్‌ను కలుస్తారు.

తీర్థయాత్రకువెళ్ళిన సిఖ్ఖులపై పాక్ ఆంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఈనెల ప్రారంభములో పాకిస్తాన్‌లో వున్న "పంజా సాహిబ్" అనే పంజాబీలతీర్థస్థానానికి తైశాఖానందర్శనంలో వెళ్ళిన 204 మంది సిఖ్ఖులపై పాక్ ప్రభుత్వం చాలా ఆంక్షలు విధించినదని నిన్న లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఒక వార్త మధ్యనిలకరించారు.

ఈ ఆంక్షలవల్ల తీర్థయాత్రికులు ఒకరోజుకుముందే భారత్‌కు తిరిగిరావలసి వచ్చిందని ఆయన చెప్పారు.

శ్రీ పెన్. వి. కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ స్వర్ణసింగ్ పై అంశం చెల్లడించారు. పాకిస్తాన్‌లోని భారత హైకమీషన్ కార్యాలయము ఈ విషయములో చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్‌నామ్‌లో వ్యభిచారం పెరుగుదల

250 వేల విదేశీ సైనికుల ఫలితం

సైగాన్, ఏప్రిల్ 22

సైగాన్‌సిటీ కౌన్సిల్ సభ్యురాలు ఒకరు దక్షిణ వియత్నాంలోగల 250 వేల మంది విదేశీ సైనికులకయి వారి దేశాల నుండే వ్యభిచారిణుల దిగుమతి చేస్తే బాగుంటుందని కోరారు. ఈమె పేరు ట్రాన్ కిమ్‌ఛాల్- రాజధానిలో విదేశీ సైనికుల అవసరాలతీర్చే వ్యభిచార గృహాల సంఖ్య తీవ్రంగా పెరిగిపోతున్నదని వియత్‌నాం యువతులు నిరంతరం ఈవృత్తిని స్వీకరిస్తున్నారని ఈమె తెలిపింది- సిటీ కౌన్సిల్‌లో విదేశీ వ్యభిచారిణుల దిగుమతికయి ఈమె ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించబడలేదు- దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వం రాజధానికి అవల ప్రత్యేకముగా వ్యభిచారవాడను ఏర్పరచదలచినట్లు తెలుస్తున్నది- ఇప్పటివరకు 8 వేల మంది వియత్‌నాం యువతులు పడుపు వృత్తిలో ఉన్నారు.

14వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి

అమ్మాయి తప్పు

దీపక్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-00, 5-45, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్

సెటి రాధి

శ్రవణపేయమైన సంగీతం నయనానందకరమైన హెలెన్, మధుమతి నృత్యాలచూది ఆనందించండి

సర్గం చిత్రాన్:

"ఐన్సాఫ్"

(కొంతభాగం హైదరాబాద్‌లో తీయబడింది)

ఈ పృథ్వీరాజ్, బాలాసింగ్ ప్రపిక్ చౌదరి, ఆజాద్, ఇందిర, సుందర్, టున్ టున్, జానీవిస్కీ, నిరంజన్ శర్మ, కామెడి, అమర్, హెలెన్, లలితాపావర్, షేరి.

దర్శకత్వం: రాధాకాంత్ సంగీతం: ఉపాఖన్న

సుభాష్ షిష్‌మహల్
ముషీరాబాద్ అమీర్‌పేట్
నేడు, రేపు 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30
-జగత్ పిక్చర్స్ రిలీజ్

కరీంనగర్ పురపాలక సంఘ సమావేశము

కరీంనగర్, ఏప్రిల్ 22

కరీంనగర్ పురపాలక సంఘ సమావేశము ఏప్రిల్ 18వ సాయంత్రము 4-30 గంటలకు. కమిటీ హాలులో పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి పోగుల తేజ దేవిగారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశములో పాలు, పెర్లు, వెన్న మరియు నెయ్యి అమ్మేవారు లైసెన్సు పొందవలయు నని మరియు లైసెన్సు ఫీజు నిర్ణయము గూడ జరిగింది.

కరీంనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీలో పురపాలక సంఘ ప్రతినిధిగా కౌన్సిలరు శ్రీ వి. శంకర్‌రావు గారిని ఎన్నుకొన్నారు. టౌన్‌హాల్ నిర్మాణముకొరకు ఒకస్కీముతయారు చేసి ప్రభుత్వముతో ఋణము పొందుటకు నిర్ణయించారు.

ఆదాయముకన్న ఖర్చుఎక్కువఅవుతుందని, అందువల్ల పురపాలక సంఘ హద్దులలో యున్న వ్యవసాయ భూములపై పన్ను వేయటం జరగలేదు

బాంధవ పంచాంగము

వైశాఖ శుద్ధ తదియ
బా 2-57 కృత్తిక పా 4-11
వర్జ్యంలేదు. పరశురామజయంతి
చందనయాత్రి
(శాలివాహనశకము 1888)
23-4-1966 శనివారము

గోలకొండపత్రిక

రాష్ట్ర సం. 15వ సం.

33 ఏప్రిల్ 1966 శనివారం

ఇండోనీషియాలోని మార్పులు

—౨౨—

ఇండోనీషియా రాజధాని జకార్తాలోని కమ్యూనిస్టు చైనా రాయబార కార్యాలయాల మీద యటీవల నాలుగయిదు పర్యాయాలు పెద్ద యెత్తున దాడులు జరిగినవి, యీ దాడులలో పాల్గొనిన ఇండోనీషియా విద్యార్థులు, ఇండోనీషియాలోని చైనా జాతీయులు కమ్యూనిస్టు చైనా రాయబార కార్యాలయాలను ధ్వంసము చేసివేసినారు కమ్యూనిసు చైనా రాయబార కార్యాలయాల మీద జరిగిన దాడులలో విద్యార్థులు తదితరులతోపాటు రౌడీ మూకలు అసాంఘికశక్తులు గూడ చేరి ఉండవచ్చును; యిందులో సందేహము లేదు. అయితే యీ దాడులు జరిపిన వారిలో ఇండోనీషియాలోని చైనా జాతీయులు గూడ పాల్గొనడము గమనార్హమైనది; ఇండోనీషియా అంతరంగిక వ్యవహారాలలో పెకింగ్ జోక్యము వలన అక్కడి చైనా జాతీయుల ప్రయోజనాలకు గూడ విపరీతమైన నష్టము కలిగినది; అందు చేత ఇండోనీషియాలోని చైనా జాతీయుల ఆగ్రహము యీ విధముగా బహిర్గతము కావడము ఆశ్చర్యకరము కాదు. రాయబార కార్యాలయాల మీద దాడులు జరుపడము యెంత వరకు సమంజసమన్నది వేరు విషయము; అంతర్జాతీయ దౌత్యనీతి సూత్రాల దృష్ట్యా యీ దాడులు అభ్యంతరకరమైనవే; రాయబార కార్యాలయాల మీద దాడుల మనస్తత్వము ఇండోనీషియాలో ఒక జాడ్యముగానే పరిణమించినది

కాని చైనా రాయబార కార్యాలయాల మీద జరిగిన దాడులు ప్రత్యేక ప్రాధాన్యము కలిగినట్టివి; వీటికి రాజకీయమైన కారణాలతోపాటు రాజకీయమైన ప్రాముఖ్యము గూడ ఉన్నది. ఈ దాడులు మామూలు ఆగ్రహావేశాల వలన, సంకుచిత జాతీయ దురహంకారమువలన జరిగినట్టివి కావు. ఇంతవరకు ఇండోనీషియాలో కమ్యూనిస్టు చైనా ఆడిన కపటనాటకాలకు, అది పన్నిన కుట్రలకు, అది అమలు పరచిన విధ్వంసక రాజకీయ విధానాలకు, పెకింగ్ పాలకులతో కలిసి ఇండోనీషియా నిరంకుశపాలకులు అనుసరించిన ప్రజాస్వామ్య విరుద్ధవిధానాలకు వ్యతిరేకముగా ఇండోనీషియా ప్రజలలో వచ్చుచున్న మార్పులను యీ దాడులు ప్రతిబింబించుచున్నవి. ఇండోనీషియా ప్రజలలో వచ్చుచున్న యీ పరివర్తన మార్పు ఆరోగ్యకరమైన, అహింసాయుతమైన పద్ధతులలో వ్యక్తమయిన చో మనకు మరింత సంతోషము కలిగి ఉండెడిది.

చైనా రాయబార కార్యాలయాల మీద జరిగిన దాడులు ఇండోనీషియా విదేశాంగ విధానాన్ని మార్చివేయగలవని, ఆసియాలో అన్నిటికంటె మించిన చయినా వ్యతిరేక దేశముగా ఇండోనీషియా రూపొందగలదని జకార్తాలోని జపాన్ రాయబారి అభిప్రాయపడినట్లు ఒక వార్త ప్రకటితమైనది. ఈ వార్త యేమాత్రము యథార్థమైనప్పటికిని ఇండోనీషియా ఒక పెద్ద విషవలయము నుండి బయటపడినదని సంతృప్తి చెందవచ్చును. ఇండోనీషియాలో వచ్చుచున్న ఆరోగ్యకరమైన పరిణామాలకు అనుగుణముగా ఆ దేశానికి సానుభూతి చూపడము, ఇండోనీషియా ప్రజలకు ఆర్థిక, సాంకేతిక, ఆహార సహాయాన్ని తక్షణమే అందించడము అన్ని ప్రజాస్వామిక దేశాల ప్రధాన కర్తవ్యము.

సందర్భములో ప్రజలు పెకింగ్ నియంతల సామ్రాజ్యవాదాన్ని వలన విభ్రాంతిని తీవ్రముగా ఖండించినట్లు వార్తలు ప్రకటితమైనవి. కాని కమ్యూనిస్టు చయినా ప్రచార యంత్రాంగము మాత్రము ఇండోనీషియా ప్రజల స్వాతంత్ర్య భావాలకు విరుద్ధమైన వ్యతిరేకార్థాను కల్పించడానికి అద్భుత కల్పనలు సృష్టించి దుష్ప్రచారము కొనసాగించుచున్నది. ఇండోనీషియా యింతవరకు అనులు పరచిన విధానాలు పూర్తిగా మారగలవని, ఆసియాలో అన్నిటికంటె మించిన చయినా వ్యతిరేక దేశముగా ఇండోనీషియా రూపొందగలదని జకార్తాలోని జపాన్ రాయబారి అభిప్రాయపడినట్లు ఒక వార్త ప్రకటితమైనది. ఈ వార్త యేమాత్రము యథార్థమైనప్పటికిని ఇండోనీషియా ఒక పెద్ద విషవలయము నుండి బయటపడినదని సంతృప్తి చెందవచ్చును. ఇండోనీషియాలో వచ్చుచున్న ఆరోగ్యకరమైన పరిణామాలకు అనుగుణముగా ఆ దేశానికి సానుభూతి చూపడము, ఇండోనీషియా ప్రజలకు ఆర్థిక, సాంకేతిక, ఆహార సహాయాన్ని తక్షణమే అందించడము అన్ని ప్రజాస్వామిక దేశాల ప్రధాన కర్తవ్యము.

గుంటూరులోని శ్రీ కృష్ణాశ్రమం వారిచే పారిశ్రామిక పాఠశాలలో సిమెంటు పైపుల ఉత్పత్తియంత్రాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమానికి సహకార శాఖ మంత్రి శ్రీ కోటి రామస్వామి అధ్యక్షత వహించారు.

పుట్టుకురుపు చికిత్సకు కొత్త ఔషధము

అమెరికాలో పరిశోధన

వాషింగ్టన్, ఏప్రిల్ 22

వైద్యరంగంలో కాన్సర్ (పుట్టకురుపు) చికిత్సకు జరుగుతున్న పరిశోధనలో లభించే ప్రయోజనకరమైన ఫలితాలు ఎంతో సంతోషము కలిగిస్తాయి. ఇందుకు సంబంధించిన నివేదికలను ఆశాజనకరంగా పరిశీలించటము జరుగుతున్నది. ఈ రంగములో కృషి ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్లు వేత్తలు తెలుపుతున్నారు.

వేస్ట్ యూనివర్సిటీ డెల్గాయిట్ శాస్త్రపరిశోధక శేత్రంలోనూ ఈమధ్య ఒక నివేదిక ప్రకటించారు కొందరు రోగులకు రోగుల పుట్టకురుపు కణాలమంచి తీసిన రసి, కుందేలు రక్తంలోరంగరించి తయారుచేసినటి ఔషధాన్ని ఇవ్వడం జరిగింది. ఈ మందును రోగిశరీరం బహిర్ పదార్థముగా గుర్తిస్తుంది. శాస్త్రజ్ఞులు శరీరము సొంతరక్షణ శక్తులను సంతరించుకొంటుంది వాటినే యాంటిబాడీస్ అంటారు ఈ ప్రక్రియద్వారా శరీరం కాన్సరును జయించటానికి సిద్ధమవుతుంది అని అమెరికన్ మెడికల్ బ్యూరోవారు తెలిపారు.

ఈ విధముగా కాన్సరు వ్యాధి తీవ్రంగా ఉన్న ఇరవైమంది రోగులకు చికిత్సనేశారు వీరిలో పదిమంది చనిపోయారు. ఇద్దరు పూర్తిగా కోలుకొన్నారు. ఎనిమిదిమందికి వ్యాధి తగ్గుముఖం పట్టటమో పెరగకుండా ఆగిపోవటమో జరిగి ది అని అమ్యూదం వారు ప్రకటించిన నివేదికలో ఉన్నది.

అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ప్రతి మార్చి 28న తేదీ సంచికలో ఈ అంశం చర్చించబడింది. క్లీవ్‌లాండ్‌లో మార్చిలో జరిగిన పాఠశాలజీ అంతర్జాతీయ అకాడమి సమావేశంలో ఈ అంశము గురించి ఒక పత్రం సమర్పించారు, అమెరికన్ కాన్సర్ సొసైటీ అధికారి ఒకరు డెట్రాయిట్ బ్యూరోవారు అరిపిన కృషి ప్రాథమిక దశలో ఉన్నప్పటికీ ఇది ప్రోత్సాహకరమైనట్టిది అని వర్ణించారు.

ఈ పరిశోధన విషయంలో భవిష్యత్తులో రాబోవు పరిణామాలు గురించి తీవ్రదృష్టితో పరిశీలించటం జరుగుతుంది. ఇది ప్రయోజకరంగానూ పరిణమించవచ్చు, లేదా మరొకవిఫల ప్రయత్నం కావచ్చు.

కాన్సరు చికిత్సకు ఇతర రాకూడా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ రంగంలో పరిశోధనకు, ప్రత్యేక నిధులకు అమెరికా ప్రభుత్వం 22 కోట్ల 40 లక్షల డాలర్లు ఏటా కుంగారు చేస్తుంది. నేషనల్ కాన్సర్ ఇన్‌స్టిట్యూట్, పరమాణుశక్తి కమిషన్, మాజీ సైనికుల సంస్థ ఈ పరిశోధనలు చేస్తున్నాయి. యూనివర్సిటీలు ఆస్పత్రులు కూడా ప్రభుత్వ గ్రాంట్లు సహాయంతో ఈ పరిశోధనలు చేస్తున్నాయి. వీటిలో కొన్నిసంస్థలు ఇతర దేశాలలో కూడా ఈ పరిశోధనలను నిర్వహిస్తున్నాయి.

ప్రైవేటు అమెరికన్ ఫౌండేషన్‌లు రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల సహాయముతో ఈ రంగములో పరిశోధనలు జరుగుతున్నాయి. ఇతర దేశాలలోని శాస్త్రజ్ఞులు కూడా కాన్సరు చికిత్సకు పరిశోధనలు నిర్వహిస్తున్నారు.

ఇట్టి బహుముఖ కృషి ద్వారానూ, ఇతర విద్యా కార్యక్రమాల ద్వారానూ ఇప్పటికే లభించిన విజ్ఞానం కాన్సరు చికిత్సకు తోడ్పడుతున్నది. యాభయి సంవత్సరాల క్రితం పదిమంది కాన్సరు రోగులలో నొక్కరికిమాత్రమే అయిదేళ్ళలో రోగం కుదిరేది. ఇప్పుడు మూడిట ఒక్కరికి అయిదేండ్లలో రోగం నయంఅవుతున్నది.

కాన్సరుపై విజయం సాధించ గలమన్న ఆశాభావానికి రెండు కారణాలు కనబడుతున్నాయి- 1922వ సంవత్సరానికి ముందు మధుమేహం భయంకరమయిన వ్యాధిగాపరిగణించబడేది. 1922లో నిర్ ఫ్రెడరిక్ బాంటింగ్, చార్లెస్ హెచ్- బెస్టు తయారుచేసిన ఇన్సులిన్ ఇంజక్షన్ ఈ వ్యాధి దివ్యఔషధం అయింది. 1954 లో డాక్టర్ జోనాస్ ఇ. సాల్కు టీకామందు కనిపెట్టేటంతవరకూ బాలపక్షవాతానికి మందులేదు- ఈ రెండూ జబ్బును నయంచేసేవి కాదు. ఇన్సులిన్ జబ్బును కంట్రోలు చేస్తుంది.

కాన్సరు చికిత్సా విధానాల కోసం నిరంతరం అన్వేషణ జరుగుతూనే ఉన్నది. యిప్పటి శస్త్ర చికిత్స, రేడియేషను చికిత్స వగయిరా పద్ధతులలో అభివృద్ధి సాధించటానికి, వ్యాధి నిరోధానికి నిరంతరకృషి జరుగుతున్నది.

రైతు సమస్య: తాజా పరిశీలన

మాస్కో, ఏప్రిల్ 22

సోవియట్ దేశ జనాభాలో దాదాపు నాల్గోవంతు రైతులు. వారి కార్యకలాపాలమీదనే యావత్ సోవియట్ దేశ ప్రజల జీవన ప్రమాణాలు ఆధారపడి వుంటాయి.

ఇంతవరకూ, దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం వెనుకబడి వుంది దీనికి కారణాలు ఉత్పత్తిని అభివృద్ధి చేసే ఆర్థిక సూత్రాలను పాటించక పోవడము. గ్రామీణ ప్రజలకు పాదార్థిక ప్రోత్సాహాన్ని వ్యక్తపరచడం. వ్యక్తిగత ప్రయోజనాలనూ, సాంఘిక ప్రయోజనాలను సమతౌల్యం చేయకపోవడం. అవన్నీ గతంలో జరిగిన లోపాలు.

వ్యవసాయరంగంలో మన్న యీ లోపాన్ని సరిచేయడానికి తీసుకోవలసిన చర్యలను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం వివరించింది. ప్లానింగును మెరుగుపర్చడం, వ్యవసాయ ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహాన్ని వ్యవధం కూడా ఆ చర్యలలో వున్నాయి. వ్యవసాయ సరుకులను కొనుగోలు చేయడంలో పూర్తిగా కొత్త పద్ధతి ప్రవేశపెట్టబడింది. రానున్న అయిదేళ్ళకూ కొనుగోలు చేసే సరకుల పథకాలు ముందుగానే, నమిష్టి వ్యవసాయ క్షేత్రాలకూ, ప్రభుత్వ క్షేత్రాలకూ అందచేయబడ్డాయి. పంటల మూలంగా లభించే సంకలతోసహా వ్యవసాయ సరకుల ధరలన్నీ పెంచబడ్డాయి. పథకంలో నిర్ణయించిన కోటాలను మించి అదనంగా అమ్మే ధాన్యాలకు యింకా ఎక్కువ ధరలు నిర్ణయించబడ్డాయి. అదేసమయంలో వ్యవసాయ రంగానికి కావలసిన సరకులధరలు, విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాలలో వాడకం సరకుల ధరలు కూడ తగ్గించబడి పట్టణాలలోని ధరలతో సమానస్థాయికి తీసికొని రాబడ్డాయి.

దేశానికి ధాన్యాగారమైన, ఉక్రెయిన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ ప్రథమ కార్యదర్శి పదోన్నతి పొందినట్లు. పార్టీ మహాసభలో ప్రసంగిస్తూ పైన పేర్కొన్న చర్యలను అమలు జరపడం వల్ల యిప్పటికే మంచి ఫలితాలు కలుగుతున్నాయన్నాడు. ఉక్రెయిన్‌లోని సమిష్టి వ్యవసాయదారుల ఆదాయాలు నిరుటికంటే 50 శాతం పెరిగాయని చెప్పారు.

నూతన పంచవర్ష ప్రణాళిక కాలములో, సమిష్టి వ్యవసాయ క్షేత్రపు రైతులకు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రపు పనివారి జీతాలతో సమానముగా వుండేలాగ నెలసరి జీతాల పద్ధతిని క్రమంగా అమలుజరపాలని నిర్ణయించబడింది

గ్రామీణ ప్రజలకివ్వబడే విధులు ఎక్కువచేయబడుతున్నాయి. ఫ్యాక్టరీ కార్మికులకు, ఆఫీసులో పనిచేసే వారికి యిచ్చేవిధంగా సమిష్టి వ్యవసాయదారులకుకూడా వృద్ధాప్యపింఛనులు యివ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ పింఛన్‌లు పుచ్చుకోడానికి స్త్రీల వయస్సు 55 సంవత్సరాలు, పురుషుల వయస్సు 60 సంవత్సరాలు అయివుండాలని నిర్ణయించబడింది. సమిష్టి వ్యవసాయదారులకిచ్చే కనీస వృద్ధాప్య పింఛను పెంచబడుతుంది. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను, పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను సమాన స్థాయికి తీసుకురావడానికి యీ నూతన పంచవర్ష ప్రణాళికలో తగు చర్యలు తీసుకోబడతాయి.

ఖాదీ సమితి మెట్టుపల్లి శాఖ కార్యకర్తల సమ్మె

అధ్యక్షులు శ్రీ సింగారం ప్రకటన

వరంగల్, ఏప్రిల్ 22

హైదరాబాదు, ఖాదీ సమితి మెట్టుపల్లి శాఖ క్రిందగల దాదాపు 400 మంది కార్యకర్తలు తమ కోరికల నెఱవేర్చవలసిన ఈ నెల 22 వ తేదీన టోకెన్ స్ట్రైయిక్ చేయుటకు నిశ్చయించుకున్నారని మెట్టుపల్లి జోన్ ఖాదీ కార్యకర్తల యూనియన్ అధ్యక్షులు శ్రీ సింగారం వేర్వేరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

శ్రీ సింగారం ప్రతికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. గత ఫిబ్రవరి నెలలో హైదరాబాదు ఖాదీ సమితి వారికి, మరియు లేబర్ కమిషనర్ గారికి ఒక మెమొరాండము సమర్పిస్తూ మెట్టుపల్లి జోన్‌లోని 4 జిల్లాలలో పనిచేస్తున్న దాదాపు 400 మంది కార్యకర్తల కనీస కోర్కెల తీర్చవలసినదిగా అభ్యర్థించటం జరిగింది. కాని సమితివారు ఇతరవరకూ వేలాటి చర్యలూ తీసుకోకపోగా కార్యకర్తల జీవితాలతోటే చలగాటమాడటం ప్రారంభించారు. దినదినం పెరుగుతున్న ఆహార ధాన్యాల ధరలతో పోల్చిచూస్తే సమితివారు కార్యకర్తలకు ఇస్తున్న వేతనాలు నియ్యం ఖరీదుకే సరిపోవటంలేదు. మామూలు కార్మికులకి ఉన్న జీతంతో వీరి జీతాలను పోల్చిచూస్తే వీరికి ఇవ్వబడే జీతాలు చాలా తక్కువ దేశంలో ఖాదీపరిశ్రమ దినదినాభివృద్ధిపొందుతూ కోట్లకొలది రూపాయలు ఆర్జిస్తున్నా ఈ శాఖలో పనిచేస్తున్న కార్యకర్తల జీవితాలు మెరుగుగాలేవు మన పాయకులు సర్వోదయ సిద్ధాంతాలను ప్రచారంచేస్తారు. కాని సర్వోదయ సిద్ధాంతాలకు అనుగుణంగా తీర్చిదిద్దబడుతున్న ఈ ఖాదీ సమితి కార్యకర్తల జీవితాల గురించి ఆలోచించరు, హైదరాబాదు ఖాదీ సమితికి మెట్టుపల్లి జోన్ నుండే గొప్పలాభం నికరాదాయం వస్తుంది. కాని ఈ సమితి జోన్ కార్యకర్తల విషయంలో దయాక్షమైన విచారణ చేయకపోవటంవల్ల శ్రీ సింగారం తమ అసంతృప్తిని వెల్లడించారు.

దేశంలో జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్న ఈ తరుణంలో ప్రభుత్వ ఉద్యోగుల తదితర విభాగాలు ప్రభుత్వమూ మరియు వయిజేట్ సంస్థలు పెంచిన జీతసమితి వారు తమ కార్యకర్తల విషయంలో నిర్దాక్షిణ్యవైఖరిని అవలంబించారు వారిని ఎన్నివిధాలా అనుసరించినా ఫలితం కలుగలేదు పర్యవసానంగా ఈ నెల 22వ తేదీన టోకెన్ స్ట్రైయిక్ చేసి జనరల్ స్ట్రైయిక్‌ను గురించి సమ్మె బ్యాలెటును గూడా నిర్వహించటానికి ప్రయత్నాలు జరుగుచున్నట్లు శ్రీ సింగారం తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రభుత్వ కవినన్నాపాలు: ఒక సూచన

ఆర్యా!

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇటీవల ప్రతిజిల్లా కేంద్రములోనూ సాంస్కృతిక కార్యక్రమాలక్రింద ప్రతి నెలలోనూ రెండు పర్యాయములు సారస్వత సభలూ కవి సమ్మేళన సభలూ ఏర్పాటుచేసి ఆయిల్లాలోని కవులను, రచయితలను సన్మానించుటకు నిర్ణయించినది.

కవులకు వారి వారి భావగానములకు అవుడవుడైన నలుగురు రసికులైన విజ్ఞుల సమక్షములో అవకాశములు చిక్కినచో వారికి ఇతోధికభావరచనా విధానానికి ఉత్సాహము కలిగి ప్రజ సేయగలిగేది ఆంధ్ర చరిత్రలో కవిత్వమేకాదు మనకళలూశాస్త్రాలూ అన్నీ పాలకుల సంపూర్ణ సానుభూతి సహకారములు ఉండి యుండినందువలనే ఆవాడు మూడు పూవు లాడుచాయలుగా నిలిచి చిరంజీవములైఉన్నవి ప్రభుత్వ విధానములు మారిన నూతన రాజకీయాధారము దేశ పాలనాధారమును వహించిన ప్రభుత్వమునకు తప్పదు.

ఈవాడు యేర్పడినది ప్రజాప్రభుత్వము అధికార విశేషదీకరణ పర్వదినాలమిది ప్రతివారి ఓటు విలువైనదగుటచే కేంద్రము మొదలు గ్రామము వరకు ప్రజాప్రతినిధుల పాలన జరుగుచున్న రోజులివి ప్రతి పట్టణములో మునిసిపాల్టీలూ ప్రతి తాలూకు పంచాయతీ సమితులు వంటివి ప్రజలచే ఏర్పడి తమ తమ నగరములూ తాలూకాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయవలసిన అతిముఖ్య బాధ్యత ఈసమితులూ మిటీల మీద ఉన్నదనడము అతిశయోక్తి కాజాలదు

కావున ఈ సమితులూ కమిటీలు వంటివి తమ కమిటీలలో తమ పాంతములలోని కవులూ, పండితులూ, కళోపాసకులు అయిన వారిని ఒక్కొక్కడపా కొందరినా సైనమాలెంబర్లుగా నియమించి గౌరవించవలయును.

జాతి గౌరవ కీర్తిప్రతిష్ఠలకు దీపాలు అర్పించిన ప్రాచీన మహానాయకులగు కవులు, పండితులు, శాస్త్రికులు మొదలగు వారి జన్మదినోత్సవాలను జరుపుచూ ఆ సందర్భములలో సాహిత్య సాంస్కృతిక సభలూ సమావేశములూ జరిపి తమ ప్రాంతములలోని కవి పండితుల సమ్మేళనాలూ సన్మానములూ చేయవలయును.

తమ సమితులు ఏరియాలోని ప్రతి మారుమూల గ్రామములలోనూ వెలుగుసకు రాపండా ఉన్న ప్రాచీన గ్రంథములు ఇంకా యెన్నో ఉన్నవి. వాని సేకరణకు మార్గములు నిర్ణయించవలయును ఆ ప్రాంతములలో ప్రళయకరమైన దేవాలయములూ మఠములు, చరిత్రలు సేకరించి ప్రచురించవలయును. జానపద వాఙ్మయమును సేకరించవలయును. ఆయాలూ తాలూకాలలోనున్న కవులూ, పండితులూ వివిధ శాస్త్రజీవిత విషయములూ వారి ముద్రిత అముద్రిత రచనలూ సేకరించి తాలూకా కవి సంపుటమును ప్రచురించవలయును.

ఇంతేకాక ఆస్థానములలోని విద్వాంసులూ తమ సంస్థల జాతీయోత్సవములలో తమ ప్రాంత రచయితల సమ్మేళనములూ వంటి కార్యక్రమములు ఏర్పరచి వారిని సన్మానించుచూ ప్రోత్సాహపరచవలయును

ఇంకా ప్రభుత్వము వారు ఏర్పరచిన జిల్లాకేంద్రములలోని ఇప్పటి కార్యక్రమ నిర్వహణ విధానములు గురించి కొన్ని విషయములను ప్రభుత్వము వారికి నివేదించుచున్నాను.

జిల్లాలోని కవులలో ప్రభుత్వము వారు సెలెక్టుచేసిన కవులకు వర్తమానములు పంపుటలో మాత్రమే చేతులు కడుగుకొని ఊరకుంటున్నారు ప్రభుత్వాధికారులు.

జిల్లాకేంద్ర నగరములలో నివసించే వారు కనక ఆకవులు అయివుంటే యేసమస్యలూ ఉండవు కాని స్థలాంతరములనుండి రైళ్లకో బస్సులకో బయలుదేరి రావలసిన వారైనచో రైళ్ళు దిగగానే ఆకవులు ఎక్కడకు వెళ్లవలయును. వారి నివాసమూ తిండి గతులేమి? వారు తమకు పంపబడిన ఆహ్వాన శాసనములు చెంటపెట్టుకొని జిల్లాధికారులను దర్శించుకొని, దరఖాస్తు వారులవలె విన్నవించుకొని నిరూపించుకొనవలసినదే గదా? సాహెబ్ సంపాదన బూనమ్మముగుగడ్డపు తాలవన్నట్లు వారికి వచ్చాగం క్రింద ఇవ్వబడే మొత్తములో సగము వారి ప్రయాణ ఖర్చులకూ పరక, భోజన ఖర్చులకూ స్వాహా అయితే ఇక వారికి మిగిలేదేమి? పేరు కేమో పెద్ద మొత్తముల సన్మానమని వార్తా ప్రచారమూ యథార్థములో ఇట్లు చేసుకరకు అకవుల చేతులలో మళ్ళీ గవ్వ పెంకులే మిగిలితే ఇక దైనిక సాంఘిక జీవనమున వారి స్థితులు యేరూపమున ఉండగలవో పెద్దలు కొంచము నిదానముగా ఆలోచించి అర్థము కాగలదు దీనిమీద కవుల సన్మానము అని చెప్పుకోవలసినదే కాని కవులకి వారికి మరికొన్ని సంకట సంఘటనలు కలిగించుటే కాగలదేమో?

అందువలన ప్రభుత్వము వారు ఆ విధముగా సన్మానించదలచి ఆహ్వానించిన కవులను పండితులను వారికి సయోగ్యమైన విధముగా స్వాగతించి వారిని ఆకార్యక్రమము పూర్తి అగు వరకు ప్రభుత్వపు అతిథులుగనేగుర్తించి వారి భోజనాది వసతి ఇత్యాదుల యేర్పాటుచేసి వారికి ప్రయాణవ్యయ భారములుకూడ లేకుండ చేయుట యుచితమైన కర్తవ్యమునని భావించుచున్నాను.

ఎ.పి.టి.యు.సి. నూతన రాష్ట్రవర్గం

అధ్యక్షులుగా శ్రీ నరసింహం, కార్యదర్శిగా శ్రీ సత్యనారాయణరెడ్డి ఎన్నిక

విశాఖపట్టణం, ఏప్రిల్ 22

నాలుగురోజులపాటుజరిగిన ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వార్షిక సభలు ముగిశాయి. ఐదవతేదీ కర్నూలులోగాని విశాఖపట్టణంలోనే ఏర్పరచాలని సభవారు తీర్మానించారు.

కాంట్రాక్టు కూలీ విధానాన్ని రద్దుచేయాలని, బోనస్ చట్టాన్ని చేయాలని, దరఖాస్తులు వేసిన ప్రమాణాన్ని తొలగించి వేతన సమస్యను పరిశీలించాలని తీర్మానించారు.

శ్రీ కె.యల్. నరసింహాన్ అధ్యక్షులుగానూ, శ్రీ ఎ. సత్యనారాయణరెడ్డిని కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు.

ప్రభుత్వము వారు ఈ అంశములను సావధానముగా ఆలోచించి కాలూకాలా పంచాయతీ సమితులూ ఇకాదులకు తగిన ఆదేశములు ఇవ్వగలరని నమ్ముచున్నాము. ఆయాకమిటీలలో విద్యావంతుల నామినేట్‌చేసి జాతీయ కళా విజ్ఞాన భద్రతా ప్రవృద్ధులకు దోహదకారులైన రిసోర్సిస్ గౌరవిం చి ప్రోత్సహించవలయునని కోరుచున్నాము

ఇట్లు
క్యాప్ డివి అ॥ లేయర
మళ్ళ బూత్‌నగరం (చిత్తరేవులు)

....

నాగార్జున సాగర్: ఒకసూచన

ఆర్యా!

నాగార్జున సాగర్ ప్రాజెక్టు మరియు అక్కడ జరుగుచున్న నిర్మాణాత్మకమైన పనులు వారికి తోడ అనందము కలిగించినది. నాగార్జున సాగర్ ఎడమ కాలువ నల్లగొండ మిరియాలగూడ నుజార్ నగర్ తాలూకాల గుండా సూర్యాపేట ద్వారా పోవు కాలువనుండి మరూరు 25 దిన్న (బ్రాంచ్) కాలువలు దక్షిణముగా ప్రవహించుచున్నవి. పెద్ద కాలువకు ఉత్తరముగా ఎలాంటి చిన్న కాలువలు లేనట్లు తెలియుచున్నది. ఈ పెద్ద కాలువపొడవున ఉత్తరమున కొండలు, గుట్టలు, దిబ్బల నువ్వ అనేక పెద్ద జలాశయములు (చెరువులు) అతిస్వల్ప ఖర్చుతో కాలువ నీటితో నిండించి వేల ఎకరములు భూమికి నీటిపారుదల కల్పించి అభివృద్ధి చేయుటకు ప్రభుత్వమువారు ఏర్పాట్లు చేయగలందులకు కోరుచున్నాను. అక్కడున్న రైతాంగము తగిన విధముగా ఉపయోగమైన ప్రభుత్వమునకు నివేదికలు పంపమని మనవి చేస్తున్నాను.

ఇట్లు
వి. కోటేశ్వరరావు
పటన్ చెరువుబ్లాక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీస్

నెం. 112/66-67

క్రింద పేర్కొన్న పనులకు రిజిస్టర్డు చేయబడిన నుండి సీలుచేయబడిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీయర్ (R&B) హెడ్ క్వార్టర్స్ సర్కిల్ ఖైరతాబాద్- హైదరాబాద్‌గారి కార్యాలయమునందు తేది: 20-5-1966 నాడు 3-30 గంటలకు స్వీకరింపబడును.

పని పేరు	ధరావతు మొత్తము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ (R&B)	టెండరు పత్రముల ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
అమీర్‌పేట నుండి కాలనగర్ రోడ్డులో 5/7+440 నుంచి 8/2 వరకు రోడ్లు దెప్పులు అభివృద్ధి చేయుటకు.	హైదరాబాద్ రు. 8925/-	రోడ్డు రు. డిపాజిట్ 10-24	9 నెలలు	

టెండర్లు అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీయర్ (R&B) గారిచే లేదా ప్రతినిధిగారిచే తెరువబడును. ఆలస్యముగా అందచేయబడిన లేక EMD చలానులేకుండ ముట్టిన టెండర్లు చెల్లనేరవు. ధరావతు మొత్తమును బెరిరులో గాని లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని లేక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని రెసిప్టు డిపాజిట్ హెడ్ క్రింద చెల్లించిన చలానులను మాత్రమే టెండర్లకు జతపర్చవలెను. ధరావతు మొత్తమును కరెన్సీనోట్ల రూపములో గాని ఆమోదముగల సెక్యూరిటీల రూపములో గాని అసంపూర్ణమైన ధరావత్తుతో కూడిన టెండర్లు రద్దుమాత్రము చెల్లనేరవు.

టెండర్లను పంపగోరువారు తమ ధరలను (రేట్లు) అక్షరములలోను, అంకెలలోను మరియు ఎటమ్ వారి మొత్తములలో సహా వ్రాయవలెను.

ఆదాయపు పన్ను అధికారులనుండి ఆదాయపు పన్నుల పత్రములను టెండర్లకు జతపరచవలెను.

పైన పేర్కొన్న టెండరు పత్రముల ఖరీదును ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ (R&B) గారి పేరిట "U- Remittances P. W. D. Remittan- CES III Otherremittances" హెడ్‌కు జమకట్టి చలానునుపొంది దానినే సూపరింటెండింగ్ ఇంజనీయర్ (R&B) ఖైరతాబాద్ హైదరాబాద్‌గారి కార్యాలయములో దాఖలుచే

శ్రీ నందలాల్ బోస్ మరణంపట్ల సంతాప సభ

సిద్ధిపేటలో

(మా. వి.

సిద్ధిపేట, ఏప్రిల్ 22

స్థానిక నూతనోన్నత పాఠశాలలో లలితకళా సమితి సిద్ధిపేట వర్షవిభూషణ శ్రీ నందలాల్ బోస్ మరణమును పురస్కరించుకొని సంతాపసభ ఏర్పాటు చేసింది.

ప్రఖ్యాత ఆంధ్ర కవులు శ్రీ వేమూరి సరసింహారావుగారు స్వర్గీయ బోస్‌గారి కళాసేవను కొనియాడారు. శ్రీ కె. వర్షారెడ్డి కీర్తిశేషులైన బోస్‌గారి జీవిత విశేషముల గూర్చి ప్రసంగించారు. అధ్యక్షులు ప్రముఖ చిత్రకారులు శ్రీ కె. రాజయ్యగారు స్వర్గీయ నందలాలునకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నందలాలు మరణమువలన భారతదేశము ఒక అమూల్య రత్నమును కోల్పోయి

ఫలక్ నుమాలో దొంగ వ్యాపారి పట్టుబడి

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఫలక్‌నుమాలో విద్యుత్ దొంగ మార్కెట్ చేస్తున్న సేలాకి నయ్యద్ హైదర్ అన్న వర్తకుని స్పెషల్ బ్రాంచి లిక్విడేషన్ వారు అరెస్టుచేశారు. వీరి దుకాణములో రెండు స్విచ్‌బోర్డు మేటరు. ము విద్యుత్ పట్టుబడ్డాయి.

గత ఇరువదిన్నర భారతీయ చిత్రకళకు స్వర్గీయ బోస్‌గారు అమోఘమైన సేవ చేసినారు. వారి సేవను భారతదేశము ఎన్నటికిని మరచదు. భారతీయ చిత్రకారులు వారికి మిక్కిలి ఋణపడియున్నారని అన్నారు.

కార్యదర్శి శ్రీ కె. వై. గిరి సంతాప తీర్మానాన్ని చదివారు. తరువాత సభ్యులు స్వర్గీయ నందలాలు ఆత్మ శాంతికయి రెండు నిముషములపాటు మౌనము వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చీఫ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) కార్యాలయం; బిల్డింగ్స్ బ్రాంచి

హైదరాబాద్ (ఆం-ప్ర)

టెండర్ నోటీస్ (లంసమ్) కంట్రాక్టు

టెండర్ నోటీస్ నెం. T. 2/LIB/24/65

దిగువ సదాహరించిన పని 15-6-66 సా॥ 5-30 వరకు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్స్ అండ్ బిల్డింగ్స్ చీఫ్ ఇంజనీర్ చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం. తెరువబడును.

పని పేరు	టెండర్ డిపాజిట్	పని కాలము	టెండర్ ఫారం వెల	టెండర్ నోటీసు నెంబరు
హైదరాబాద్, చంచల్ గూడలో గవర్నమెంట్ ప్రెస్సుకు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణం.	రు. 22,900/-	(పదునెనిమిది) 18 నెలలు	రు. 20-40	చీఫ్ ఇంజనీర్ కార్యాలయం (ఆర్ & బి) బిల్డింగ్స్ బ్రాంచి హైదరాబాద్ (ఆం-ప్ర)

టెండర్ నిబంధనల వివరములు, నిర్ణీత ఫారములు, షెడ్యూల్స్ ప్లానులు చీఫ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) బిల్డింగ్స్ బ్రాంచి) ఆం-ప్ర హైదరాబాద్ నుండి లిఖిత పూర్వకమైన రిక్విజిషన్ పైన, చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి (బిల్డింగ్స్ బ్రాంచి) ఆం-ప్ర హైదరాబాద్ పేర నగదు లేక బ్రాంచుచేయని పోస్టల్ ఆర్డరు ద్వారా (వాపసుచేయనట్టి) అమ్మకం వస్తువోనవో పెట్టుకు రు. 20-40 చెల్లించి 6-6-66 నుండి 14-6-66 వరకు పనిదినాలలో ఆఫీసు వేళలలో పొందవచ్చును.

ఈ కాళ సూపరింటెండింగ్ ఇంజనీర్‌చే సంతకం చేయబడి, తమ ఆర్థికసామర్థ్యం, శక్తిసామర్థ్యాలలో పూర్వానుభవంలో తమకు గల తృప్తికరమైన సాక్ష్యాధారముల పంపునట్టి "ఎ" తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్, షెడ్యూల్స్, ప్లానులు, ఫారములు మొదలగునవి సరఫరా చేయబడును. ప్రముఖ కంపెనీల విషయంలో వర్తించదు.

టెండర్లు పంపించ దలచుకొన్నట్టి కంట్రాక్టర్లు పైన పేర్కొన్న నిబంధనల ముఖ్యంగా గమనించవలెను.

సం/ సి. కృష్ణారెడ్డి

తేది. 12-4-66 } చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి

హైదరాబాద్. } బిల్డింగ్స్, ఆం-ప్ర హైదరాబాద్-4

విజయవాడలో ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఆర్. టి. సి. ప్రాంతీయ వర్క్‌షాప్‌కు ప్రారంభోత్సవం జరిపారు. చైర్మన్ శ్రీ సి. వి. రాజు అధ్యక్షత వహించారు.



ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సైన్స్ శిక్షణ శిబిరాలు

భారత, అమెరికా దేశాల సంయుక్త యాజమాన్యాన నిర్వహించబడుతున్నట్లు వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 22

ఈ వేసవిలో హైదరాబాద్, వాల్తేరు, తిరుపతిలలో ఎనిమిది వేసవి సైన్సు శిక్షణ శిబిరాలు జరుగుతాయి. మదరాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ఇటువంటివి 19 శిబిరాలు నిర్వహిస్తారు.

ఇండియా, అమెరికా ప్రభుత్వాలు కలసి ఈ శిబిరాలను ఉమ్మడిగా నిర్వహిస్తాయి. ఈయేడు ఈ కార్యక్రమానికి అమెరికా ప్రభుత్వం ఇండియాకు 17 లక్షల డాలర్లూ, 64 లక్షల రూపాయలూ విరాళం ఇచ్చింది.

పదార్థ విజ్ఞాన, రసాయన, జీవ శాస్త్రాలూ, గణితశాస్త్రమువంటివి బోధించే ఆధునిక పద్ధతులను సైన్సు అధ్యాపకులకు ఈ శిబిరాలలో నేర్పుతారు. ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో ఈ తరగతులు నిర్వహిస్తారు. అమెరికన్ నిపుణులు వచ్చి ఈ శిబిరాల్లో పాల్గొని కొత్త బోధనా పద్ధతులను అనుసరించి బోధించి చూపుతారు

ఇండియాలో మొత్తం 106 శిక్షణ శిబిరాలు జరుగుతాయి. వీటిలో 4,200 మంది సైన్సు టీచర్లకు శిక్షణనిస్తుంది. 260 మంది బాగా అమెరికన్ ప్రొఫెసర్లువచ్చి 98 శిబిరాలలో పాల్గొంటారు

అమెరికాలో నేషనల్ సైన్సు ఫౌండేషన్ నిర్వహించిన రీతిలో ఇండియాలో వీటిని నడుపుతారు. ఈ పథకములో అమెరికా నేషనల్ సైన్సు ఫౌండేషన్, ఇండియన్ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్, భారత విద్యాశాఖ, విద్యా, పరిశోధన విషయాల జాతీయసంస్థ అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు.ఎస్.ఏ.ఐ.డి.) కలిసి పనిచేస్తున్నాయి.

కొలంబియయూ వర్సిటీ కాలూరు టీచర్ల కాలేజీ హైస్కూలు, ఫ్రీయూనివర్సిటీ స్కూలు ఇంటర్మీడియేట్ కాలేజీ అధ్యాపకులకు ఇటువంటి తరగతులు నడుపుతుంది. ఓహైయో స్టేట్ యూనివర్సిటీ కాలేజీ సైన్స్ గణితశాస్త్ర అధ్యాపకులకు ఈ శిక్షణ గరపటంలో పనిచేస్తుంది. విస్కాన్సిన్ యూనివర్సిటీ ఇంజనీరింగు కాలేజీ అధ్యాపకులకు శిక్షణ ఇవ్వటంలో తోడ్పడుతుంది.

1938లో ఈ కార్యక్రమం ప్రారంభించిన తరువాత ఈ మూడేళ్ళ కాలములో 142 వేసవి శిబిరాలు జరిగాయి. 5,680 మంది భారతీయ అధ్యాపకులు ఈ తరగతులలో పాల్గొన్నారు.

వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

(హైదరాబాద్ స్టేషన్)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 వాతావరణ సూచన, 2-01 గానమధుర 2-10 లలిత సంగీతం, 2-30 వి. హెచ్. భాస్కర్ 3-30 హైదరాబాద్ ఎవలె 4.00 ప్రసార సమాప్తి.

60.12 మీ (499) కిలోసైకిళ్లు

సా॥ 5-30 హైదరాబాదు ఎవలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవలె, 8-00 ఎ. ఎమ్. మాండోలిన్ వీణ 8-55 హైదరాబాదు ఎవలె. 9-15 ఫోకస్, 9-30 హైదరాబాదు ఎవలె, 11-05 వాతావరణసూచన, నేటి భావన. జనగణమన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, శుభోదయము ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లములో వార్తలు, 6.45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7.30 పాలబెల్లి 8-00 ఆం-వా. 9-15 హిం-వా, 8-30 అన్నవరపు రామస్వామి వయొలిన్, 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి కిలే). 1-00 తరుణభారతి 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, పద్యపఠనం (శ్రీకృష్ణ రాయబారం) 6.00 ఆం-వా, 6-05 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6 30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, (హైదరాబాద్ నుండి కిలే), 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 7-30 పుస్తక సమీక్ష వైద్య మాధవాచార్యులు 7-45 కవి హృదయం నాటక రచన: ఎమ్ రాజేశ్వరశాస్త్రి 8-00 కల్పలత 8-30 న్యూస్‌రీల్ 8.40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9- 5 ఫోకస్, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీనుండి కిలే). 11-00 ఆం-వా, 11-05 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-ఎ

శనివారం ఏప్రిల్ 23

405 4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆం-వా. 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి కిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, (విజయవాడనుండి కిలే), 7-30 ఎ. ఎమ్ మాండోలిన్ వీణ 7-45 సుగం సంగీత, 8-00 ఆం-వా, 8-15 సంకీర్తనము, 8-30 విజయవాడ ఎవలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 తరుణభారతి యువజనుల కార్యక్రమము, (విజయవాడ నుండి కిలే), 1-30 ఆం-వా, 1-40 హిం-వా. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-01 సుగం సంగీత, 2-10 ఉ-వా, 2-20 చవాల్ చవాల్ 3-00 కన్నడ లోకలకు 3-15 మరాటీ లోకలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ ఎవలె, 6-00 ఆం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6 25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 7-30 పుస్తక సమీక్ష (విజయవాడనుండి కిలే), 7.45 నాటక (విజయవాడనుండి కిలే), 8-00 చాందీ ఉపరితల్ ప్రసంగం (హిందీ). 8-10 సుగం సంగీత, 8-20 ప్రసంగం, (ఉర్దూ), 8 30 న్యూస్ రీల్, 8-40 బి ఎస్. పట్వర్ధన్ 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము, చాంద్ ఖాన్, హిలాల్ అహ్మద్ ఖాన్, పఠిర్ అహ్మద్ ఖాన్ 11-00 ఆం-వా. 11-05 వాతావరణసూచన, నేటి భావన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89 42 మీ (3855 కిలోసైకిళ్లు)

ఉ॥ 6 30 హైదరాబాదు ఎవలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాదు ఎవలె, 9-00

నేడే చూడండి:

బాబూ మూవీస్:

మూగ మనసులు

తా॥ నాగేశ్వరరావు సావిత్రి, జమున, గుమ్మడి, సూర్యకాంతం.

సంగీతం: జి. వి. మహాదేవన్

రీగల్

ఖైరతాబాద్, హైదరాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

నేటి రాత్రి

ప్రణయసన్నివేశాలు కమ్మనివాతావరణంతో నిండిన చిత్రం

దర్శకత్వం:

ఏ రాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

తా॥ పృథ్వీరాజ్, మర్మిలాటాగూర్, సైలేష్‌కుమార్, ముంతాజ్, బిశ్వజీత్.

దర్శకత్వం: బిజ్ ఒ.పి నయ్యర్

సంగీతం:

మనోహర్ - నిజాం బాదాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—జగత్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

విజయవంతమైన 5 వ సంయుక్త వారం

మూవీస్థాన్ వారి:

ప్రీత్ న జానే రీత్

నిర్మాత: హెచ్. కె. రవి

దర్శకత్వం: యస్. బెనర్జీ

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా॥ బిమ్మీరపూర్, బి. సరోజాదేవి. విద్దూ, జానీవాకర్, నజీర్ హుస్సేన్, ధుమల్, ప్రవీణ్ చౌదరి, మిమామ్ముంతాజ్ వగైరా.

అశోక్ హైదరాబాద్ ప్యారడైజ్ నిజాం బాదాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

—చిత్రలోక్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

జకార్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవ బహుమతి పొందిన

రాజ్యం సిక్చర్స్...

నిత్యనారాలు

మహాభారతంలోని విరాటపర్వం

తా॥ ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, ఎల్. విజయలక్ష్మి, రేలంగి.

రాజేశ్వర్ - నిజాం బాదాద్

ఆటలు: 3-30, 6-00, 9-30

—నవయుగ

నేటి రాత్రి నేటి రాత్రి

చందమామ వారి:

దొంగల్లో దొర

నిర్మాత: డి. ఎల్. నారాయణ

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా॥ ఎ. నాగేశ్వరరావు. జమున, గుమ్మడి, రేలంగి, కె. వి. ఆర్. నాగేశ్వరరావు.

కమల్ - హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

—నవయుగ

2వ మహత్తర వారం

అత్యంత అనుమానాస్పదములుగల అసమానగాథా చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117 మిషన్ ఫర్ ఎ కిల్లర్

(వయోజనులకు మాత్రమే) (ఈస్ట్‌మన్ కలర్ - ఫాన్సస్కోప్)

తా॥ మైకేల్ డెమాన్‌గెట్, ఫెడిక్ స్టాఫర్డు.

దర్శకత్వం ఆండ్రి హానీ బెల్

నౌరంగ్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—విజయ రిలీజ్

---

17 వ సంయుక్త వారం

కల్పనా లోక్స్:

* "కాజల్" *

(ఈస్ట్‌మన్ కలర్)

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని, సైలేష్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, శివారి, ముంతాజ్, పెంటెల్ మరియు మహమూద్.

దర్శకత్వం: రామ్మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ - హైదరాబాద్ ప్రకాశ్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

మరిను రీగల్ బోరంగాబాద్ రీగల్ లాతూర్ శారదా నాందేడ్

—భవాని పిక్చర్స్ ద్వారా రిలీజ్

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన్

అద్భుతమగు 'ఎపెప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును





అవెదన్ అద్భుతమైనది, దీనిని వాడి చూడండి. తలనొప్పి, నడి పోటు, సద్ది నొప్పి, కండరముల నొప్పి, రొంప, ఫ్లూ మరియు జ్వరగా నుండు రోజులలోను శీఘ్రమైన, చాలా సవుపుంటే వివారణకు అవెదన్ స్పెషల్ వాడితే తమిగాన బడినది.

అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతమగు ఎపెప్‌తో సురక్షితముగా, శీఘ్రముగా, ప్రభావముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి తయారు చేయబడినది.
అవెదన్ విరసాయనమైనది, ప్రభావమైనది, అలవాటు అవనిది, తక్షణము స్వీకరించుటకు ఏలైన బాధ నివారిణి.
మోతాదు 1-2 బిళ్లలు
బిళ్లకు అంచుమించు 8 పైసలు మాత్రమే!

అవెదన్®
పారాబాయి కెమికల్స్

TTT equipment®

నిమిషాలలో పనిచేయుము. విశ్రాంతి గంటల కొలది వుంచును!

®ఇ. ఎం. కె. కె. నారాయణ రిజిస్టర్డు ట్రేడ్ మార్కు. దీని ఉపయోగించుటకు కె. కె. ఎస్. ఎల్ కె పైన్సు అధ్యక్షులు.

100% Waterproof
TARPAULINS
and CANVAS
GANGJI DAMJI & Co.
TALPATRIWALA
34/36, Veer Vithal Chandan St., Masjid Bunder Road., Bombay-3 Tel: 326952 Grams: 'Polin cover'

కళాశాల భవనానికు శంకుస్థాపన

ఆదిలాబాద్, ఏప్రిల్ 22

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చట కళాశాల భవనానకు శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భములో జరిగిన సభకు పంజాయత్ రాజ్ మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

భవననిర్మాణానికి 12 లక్షలరూపాయలు ఖర్చు గలదని భావిస్తున్నారు

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత

45 సం॥రముల అనుభవము గల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లుగాని గుప్త రోగము గలవారు డాక్టరుగారిని సంప్రదించి మొదటిదినమే సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు అతుల రోగులను బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో రెడుపనులవల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము కల్గివయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క రోగమైన, పైల్స్, దమ్ము మీకు ఏవిధమైన సంకోచము లేకుండా బాగుగా చేయబడును. నరముల బలహీనత విజిలిమినన్‌లతో చేయబడును. ఒక్కరోజుబాగుగా చేయబడును. సంప్రదింపు సమయము :-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్-(ఏ.పి.)

నేడే చూడండి నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు
విజయఆయుధేశ్వరీప్రసన్నతతో
నవరాత్రి
జి॥ఏ॥విసుబ్బారావు నడుపుటకు రామారావు

తా॥ ఎ. వాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, గెస్టు ఆర్టిస్టులు: అగ్గయ్య, జమున, జయలలితా, శాంతన, గిరిజ, సూర్యకాంతం, గీతాంజలి, వాగయ్య.

బసంత్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు రామా - వరంగల్

అడ్వాన్స్ బుకింగ్

రెండు థియేటర్లలోను పై తరగతులకు మీ సీట్లు ఆటల వేళలలో రిజర్వు చేయించుకోండి.

తదుపరి మార్పు: పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్
-నవయుగ

నాగార్జునకొండపై ప్రదర్శన శాల

నెహ్రూ కళలకు రూప కల్పన

హైదరాబాదు, ఏప్రిల్ 22

నాగార్జున కొండవద్ద నిర్మించిన పురావస్తు ప్రదర్శన శాలను కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా ఈ నెల 28వ తేదీ సాయంత్రం 4-15 నిమిషములకు ప్రారంభోత్సవము జరుపుతారు.

నాగార్జునకొండ చరిత్ర ప్రాముఖ్యంగల ప్రదేశంగా మొదటి సారిగా 1926లో పురాతన వస్తు పరిశోధన శాఖకు చెందిన శ్రీ ఎ. ఆర్. సరస్వతి గుర్తించారు. ఆ తరువాత అయిదారు సంవత్సరాలు శ్రీ ఎ. హెచ్. లాంగుహర్స్టు ఆధ్వర్యం క్రింద ఈ ప్రదేశం అంతటా త్రవ్వకాలు జరిగాయి. ఈ త్రవ్వకాల మూలముగా ఇక్కడ అనేక బౌద్ధ స్థూపాలు, బౌద్ధారామాలు, శిల్పాలు బయటపడ్డాయి. ఇంతటి అపూర్వమయిన శిల్పాలు ప్రాచీన కట్టడాలు బయట పడినందువల్లనే యిక్కడ పురావస్తు ప్రదర్శనశాల ఏర్పాటుచెయ్యడం జరిగింది. ఈ మ్యూజియమును యిక్కడ నుంచి మార్చవలసిన అవసరము కలిగింది. బహుళార్థ సాధకమయిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కావడము తో ఈ ప్రాంతమంతా మునిగిపోయే ప్రమాదంవర్చడింది- అందువల్ల దీనిని కొండపైకి మార్చడం జరిగింది.

నాగార్జునసాగరు ప్రాజెక్టు నిర్మాణముతో ఈలోయఅంతా ముంపునకు లోనయ్యే ప్రమాదం కన్పించడం చేత యిక్కడ మరింత శీఘ్రంగా. పెద్ద యెత్తున త్రవ్వకాలు జరపవలసి వచ్చింది ఈపని డా॥ ఆర్-సుబ్రహ్మణ్యం ప్రారంభించారు- ఆ తరువాత శ్రీ టి- ఎన్- రామచంద్రన్ అజ్మాయిషీ క్రింద త్రవ్వకంపని శీఘ్రంగా కొనసాగింది. ఇందు మూలముగా ఆది పురాతనమైన అనేక చరిత్రాత్మకమైన ప్రదేశాలు, నిర్మాణాలు, బయటపడ్డాయి. యిటీవలి త్రవ్వకాలలో పాతరాతియుగం నాటి పాత్రలు మొదలయినవని లభించాయి- దీనితో నాగార్జునకొండ చరిత్ర అది నుంచి అంతముదాకా అన్ని విషయాలూ తెలుసుకోటానికి అవకాశములభించింది- క్రీ. శ. 2వ శతాబ్దములో ఇక్ష్వాకుల పరిపాలనా కాలములో ఈ ప్రాంతం అన్నివిధాలా ఉచ్చదశ అందుకొన్నది. ఆ కాలములో ఇది విజయపురి పేరిట ఇక్ష్వాకుల రాజధానిగా వెలిసింది. ఇక్ష్వాక వంశానికి చెందిన రాణులు మహాయానమతాన్ని ఆదరించి బౌద్ధారామాలను నిర్మించారు. బౌద్ధ సన్యాసులకు నాగార్జున కొండ పెద్ద పుణ్యక్షేత్రముగా మారిపోయింది- మత విషయకంగానే కాకుండా కళావైభవానికికూడా నాగార్జునకొండ ప్రసిద్ధిగాంచింది. దేశములో వివిధప్రాంతాల నుండేకాక విదేశాలనుంచికూడా బౌద్ధ సన్యాసులు యిక్కడకువస్తూ ఉండేవారు. శాతవాహన రాజులలో చివరి రాజుల కాలములో అమరావతిలో ప్రారంభమయిన నూతన శిల్ప రచనా పద్ధతి క్రమంగా ఇక్ష్వాకుల కాలము నాటికిమార్పుచెందినది క్రొత్తనయిపుణ్యం సంతరించుకొన్నది- ఇచ్చటి శిల్పాలు సర్వ ప్రపంచాన్ని పరవశింప చేయగల అపురూప కళాఖండాలు. ఇచ్చటి స్తూపాలపై యెక్కువగా జాతకథలు, బుద్ధునిజీవితములో కొన్ని సంఘటనల కాలాకు దృశ్యాలూ చిత్రింపబడ్డాయి- అక్కడక్కడ బుద్ధుని కాలం నాటి సాంఘిక పరిస్థితులను గురించి వివరించేదృశ్యాలు కూడా చిత్రీకరించడం జరిగింది- అయితే దురదృష్టవశాత్తు ఇవి ఏవికూడా పరిపూర్ణముగా లభించలేదు- ముక్కముక్కలుగా లభించాయి- అప్పటి శిల్పకళా సంప్రదాయానికిఅనుగుణముగా వీటిని జాగ్రత్తగా ఒకదగ్గరచేర్చి రూపకల్పన శిష్యులని వచ్చింది- కొనినచోట శిథిలమయిపోయిన భాగాలను క్రొత్తగా చెక్కించవలసి వచ్చింది.

క్రీ. శ. 3వ శతాబ్దినాటి కాసాలు కూడా యిక్కడ లభించాయి- బ్రాహ్మీలిపిలో: ప్రాకృత భాషలో వ్రాసిన శాసనాలిని క్రీ. శ 3వ శతాబ్దము నుంచి బాదామి మధ్యయుగం వరకు వివిధ కాలాలకు చెందిన కాసాలు యిక్కడ లభ్యం అయ్యాయి- యిక్కడ జరిగిన త్రవ్వకాలలో ఆనాటి స్త్రీలు ధరించిన నగల దగ్గర నుంచి రాజులు ముద్రించిన నాణెములు బాగా అనేకరకాల వస్తువులు లభించాయి- ఇక్ష్వాకుల పరిపాలన అంతమైన తరువాత ఈ విజయపురి వైభవం క్రమంగా తగ్గిపోయింది ఆ తరువాత ఈప్రాంతాన్ని విష్ణుకుండినులు, పల్లవులు, బాణుక్కులు, విజయనగర రాజులు అయించి పాలించారు.

ఆ తరువాత గోలకొండ నేలిన కుతుబ్ షాహీవంశజులు ఈప్రాంతాన్ని అయించారు- మధ్యయుగానికి చెందిన మహిషాసురమర్దని, యోగనరసింహ, జైనతీర్థంకరాది దేవతా విగ్రహాలు కూడా యిక్కడ లభించాయి.

ఈప్రాంతము ప్రాజెక్టు నిర్మాణంతో మునిగిపోతుంది కనుక ఈ పురావస్తు ప్రదర్శనశాలను కొండపైకి మార్చాలని శ్రీ నెహ్రూ సూచించారు. తదనుగుణముగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కొండమీద 1959లో మ్యూజియం నిర్మాణంపని ప్రారంభించారు- సుమారు ఆరుసంవత్సరాలలో ఈ మ్యూజియం నిర్మాణం పూర్తి అయ్యింది. ఈప్రాజెక్టు పూర్తి అయితే నాగార్జునకొండ ఒక ద్వీపంలా ఉండుంది. దేశములో యిటువంటి చోట కట్టిన మ్యూజియం ఇది ఒక్కటే.

ఈ మ్యూజియంలో అత్యంత ఆధునికమయిన పద్ధతులలో పురాతన వస్తువులను ప్రదర్శనకు పెట్టడం జరిగింది

....

పంచాయతీ రాజ్యంలో గ్రామసేవకుల పని

పర్యవేక్షణ శాఖ ఎవాల్యుయేషన్ కమిటీ సమీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 22

గ్రామసేవకులకు కామునిచేస్తున్న గ్రామాలలో ఎంతపంట పండింది గత సంవత్సరం కంటే యీ సంవత్సరము పంట యెంతపెరిగింది తెలియదని పర్యవేక్షణ శాఖ ఎవాల్యుయేషన్ కమిటీవారు పేర్కొన్నారు

గ్రామస్తులకు విత్తనాలూ, ఎరువులూ, క్రిమిసంహారక మందులుపంపడంలో గ్రామసేవకులు ఉపయోగపడుతున్నారేగాని, ఉత్పత్తి పెరుగుదలకు వీరివల్ల యెట్టి లాభమూ లేదని కమిటీ ప్రకటించింది-

గ్రామసేవకులు పనిచేయ వలసిన ప్రాంత విస్తీర్ణాన్ని తగ్గించాలని కూడా కమిటీ సూచించింది-

అధికారులు, శక్తికిమించిన కార్యభారాన్ని, సాధించవలసిన లక్ష్యాలను గ్రామసేవకులకు నిర్ణయిస్తున్నారనీ, ఇవి సాధించటం సాధ్యం కావటము లేదు గనుక, దొంగలెక్కలు యిచ్చి లక్ష్యాలు సాధించబడినట్లు చూపక తప్పటములేదనీ గ్రామసేవకులు ఫిర్యాదుచేశారు- లక్ష్యాల నిర్ణయములో, అధికారులు స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవటములేదనికూడా గ్రామసేవకులు ఫిర్యాదు చేశారు.

....

ఒక్కరోజుననే లోకసభ నియోజక వర్గాల ఎన్నికలు

పూర్తి చేయాన్న సూచన పరిశీలిస్తున్నట్లు శ్రీ శరణ్ కుమార్ వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 22

ఒక్కరోజులో పార్లమెంటు ఎన్నికలు పూర్తి చేయాలని పాండ్‌మరీలో జరిగిన చీఫ్ ఎలక్టోరల్ అధికారులసమావేశం భావించింది.

ఒక్కరోజులో లోకసభను ఎన్నికలు పూర్తి చేసే అవకాశమున్నదో లేదో తెలుపమని జిల్లాకలెక్టర్లను కోరామనీ, వారి అభిప్రాయాలను విన్న తర్వాత కార్యక్రమాన్ని నిర్ణయిస్తామని శ్రీ శరణ్ కుమార్ అన్నారు.

జూన్ 1వ తేదీన ఓటర్ల లిస్టు ప్రచురించ జరుగుతుందనీ, జూన్ 30వ తేదీలోపలవచ్చే సవరణలు చేర్చి సెప్టెంబరు 19వతేదీన అంతిమలిస్టు ప్రచురించబడుతుందనీ శ్రీ శరణ్ కుమార్ చెప్పారు.

రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనతర్వాత, శాసనసభా స్థానాలు 300నుండి 287కు తగ్గాయి; లోకసభ స్థానాలు 43 నుండి 41 కి తగ్గాయి.

మొత్తం ఓటర్లు రెండుకోట్ల మంది వుంటారనీ, 25,000 పోలింగ్ కేంద్రాలు ఏర్పరచవలసి వుంటుందనీ అంచనా వేస్తున్నారు.

కొండజాతుల ప్రాంతంలో కూడా ఓటింగు మార్కింగు పద్ధతిమీదనే జరుగుతుందని శ్రీ శరణ్ కుమార్ చెప్పారు.

మాచవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

మాచవరం, ఏప్రిల్ 22

మొదటకాలూకా మాచవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రథమ వార్షికోత్సవం 19-4-66 ఉదయం 8-45 గంటలకు అతిథులకు స్కౌటు విద్యార్థులు స్వాగతమిచ్చుటతో ప్రారంభమైనది. మొదటగా పతాకోత్తరు శ్రీయుతులు టి. ఆర్. ప్రసాద్ వస్త్ర దర్శనశాలకు ప్రారంభోత్సవము చేశారు. పి రెంట్స్ అసోసియేషను కాన్ఫరెన్సు అధ్యక్షోపన్యాసములో శ్రీ ప్రసాద్‌గారు ప్రసంగిస్తూ ఉపాధ్యాయులను పెద్దలుగౌరవించినప్పుడే విద్యార్థులలో భక్తిభావం యేర్పడగలదని సూచించిరి. పిదప ప్రధానోపాధ్యాయుడు శ్రీ ముత్యాల రావుగారు పాఠశాల నివేదికను సమర్పించిరి. సాయంకాలము ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి. "శాస్త్రెంటు ప్రకటన-శాస్త్రి మరణం"అను బుర్రకథ, "విధి" అను నాటిక ప్రదర్శింపబడెను. గ్రామప్రజలు చివరివరకు ఓపికతో తిలకించారు విశేషములకు కానవచ్చు బహుమతులు శ్రీమతి రెడ్డిరత్నమ్మ బహుకరించారు.

నైజీరియాలో ప్రొఫెసర్లు

అత్యధిక గౌరవాన్ని పొందుతున్నట్లు

డా॥ డి. యస్. రెడ్డి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22

నైజీరియాలో ఉపాధ్యాయులకు అపార గౌరవము ఇవ్వబడుతున్నదనీ, అందరు ఉద్యోగులకన్న ప్రొఫెసరుకు అధిక వేతనము ఇవ్వబడుతున్నదనీ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ డి. యస్. రెడ్డి చెప్పారు. ప్రొఫెసర్లకు అధికవేతనాలు లభించుటేకాక, ప్రభుత్వము వలు విషయాలపై వీరిని సంప్రదిస్తూ ఉంటుందని అందుచేత ప్రతివారూ ప్రొఫెసరు కావాలని యత్నిస్తూ ఉంటారని డా॥ రెడ్డి వివరించారు.

డా॥ రెడ్డి లాగోస్‌లో జరిగిన కామన్ వెల్త్ విశ్వవిద్యాలయాలసమావేశాలకు వెళ్ళి వచ్చారు.

నైజీరియా విశ్వవిద్యాలయములో వసతులు చక్కగా ఉన్నాయనీ చెబుతూ, వెయ్యిమందివిద్యార్థులుండే విద్యాలయాలకు మూడువందలమంది కూర్చుని చదువుకోదగిన గ్రంథాలయ హాల్సు ఉన్నాయని చెప్పారు.

మే 17వరకు లోకసభ సమావేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

లోకసభ సమావేశాలను మరో మూడురోజులపాటు పొడిగించి మే 17 న వాయిదా వేయాలని నిర్ణయించినట్లు పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు లోకసభలో ప్రకటించారు,

కొన్ని ముఖ్య అంశాలను చర్చించే మిత్తం ఈపొడిగింపు జరిగిందని తెలుస్తున్నది-

నేడే చూడండి
ఎ.వి.యం. ప్రొడక్షన్స్ వారి
* లాడ్లా *

దర్శకత్వం: కృష్ణన్ పంజూ
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
తా॥ జితేంద్ర, సంజీవ్ కుమార్, నిరూప్ రాయ్, కుముద్ చుగాని వగైరా
రాయల్, ఆషా హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-30
—మూవీస్ విడుదల.

6వ సంయుక్త వారం
యువరాణి, విశాలి ప్రణయ సన్నివేశాలుగలగాథా చిత్రం.
వీనస్ పిక్చర్స్: (మద్రాసు)
* సూరజ్ *
(టెక్నికలర్)

తా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జాగిర్దార్, డేవిడ్, ఆగ, జానీవాకర్.
నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి దర్శకత్వం: టి. ప్రకాశరావు సంగీతం: శంకర్-జైకిషన్
జమ్‌ఖుద్ మహల్ (పర్‌కండిషన్డు), హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు అశోక్ - నిజామాబాద్ శ్రీవిజయ- హన్మకొండ
తదుపరిమార్పు: రీగల్ - కాకినాడ
—అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లి॥
సిమెంట్‌నగర్ P. O. బుగ్గానిపల్లి ఆర్. ఎస్. (కర్నూల్ జిల్లా)
ప్రభుత్వేతర ప్రజా కొనుగోలుదార్లకు

"పిరమిడ్" బ్రాండ్ పోర్టుల్యాండ్ సిమెంట్ 15 టన్నులు అంతకు మించిన కావలసినవారు మాతో తమ డిమాండ్ల రిజిష్టర్‌ను దిగువ మార్కెటింగ్ జోనులలో మా శాఖాధార్ల కోరవైనది.

30-6-66 తో అంతమయ్యే మొదటి మూడు మాసములకు పూర్తి బాగన్ లోడ్స్‌తో ప్యాక్‌చేసిన సిమెంటుకు ఎఫ్. ఒ. ఆర్. దూరపు ధర, మెటిక్ టన్ను మరియు స్థానిక పన్నులు రు. 172-62.

రిజిస్ట్రేషన్‌కై దరఖాస్తుఫారములు కర్నూల్ జిల్లా నయా బుగ్గానిపల్లి ఆర్. ఎస్. సిమెంట్‌నగర్ P. O. లోని మా అమ్మకం శాఖనుండి పొందవచ్చును.

మార్కెటింగ్ జోన్
మా ఫ్యాక్టరి మార్కెటింగ్ జోనులలో కైశ్వేస్టేషన్లు కలవియున్నవి.

ఆంధ్రప్రదేశ్
1. బుగ్గానిపల్లి - ప్రకాశం - గుంతకల్.
2. బుగ్గానిపల్లి - గుంటూరు.
3. ప్రకాశం - సికింద్రాబాద్.
4. గుంతకల్ - బళ్ళారి - రాయ్‌చూర్.

మైసూరు రాష్ట్రం
1. బళ్ళారి - హోస్పేట్.
2. హోస్పేట్ - గుంజారోడ్ - కొత్తూర్.
3. గుంజారోడ్ - పోమెపల్లి.
4. హోస్పేట్ - గదగ్.
5. గుంతకల్ - గుల్బర్గా.

మహారాష్ట్ర స్టేట్
1. బాసర్ - వర్ధా
2. వర్ధా - పర్లి వైద్యనాథ్ } ప్రభుత్వ సరఫరాలు మాత్రమే.
3. మడ్‌ఖేడ్ - ఆదిలాబాద్.

Pyramid Personifies Permanence

నేడే చూడండి

రాజ్యలక్ష్మి
రేకులు
నిర్మాతలు శ్రీధరరావు-రాజ్యలక్ష్మి
దర్శకత్వం కె. విశ్వేశ్వరరావు B.A.
సంగీతం: ఘంటసాల
తా॥ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద ఇ. వి. సరోజ, నిర్మల.
ప్రభాత్ హైదరాబాద్ శ్రీకాయి లోకారం
రోజు 3 ఆటలు: 1-45, 5-30, 9-15
రాజరాజేశ్వరి-వరంగల్

7వ విజయవంతమైన సంయుక్త వారం
రాజనర్తకి రంజని విలాసాల్లో ప్రమత్తుడైన నందివర్ధన మహారాజును గంధర్వకన్య చంద్రరేఖ భక్తిమార్గానికి త్రిప్పి తాను తరించి రాజును తరింపజేసిన మహనీయ గాథ
శ్రీదేవి ప్రొడక్షన్స్:
పరమానందయ్య శిష్యులు



దర్శకత్వం: సి. పుల్లయ్య నిర్మాత: తోట సుబ్బారావు సంగీతం: ఘంటసాల
తా॥ ఎన్. టి రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి, భానుమతి, ముక్కామల, పద్మనాభం, కోతపల్లి, రాజబాబు, అల్లు రామలింగయ్య.
సాగర్ హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30
ఆటల వేళలలో అడ్వాన్స్ బుకింగ్, అంబలిలో డిన్నర్స్ తరగతి.
3 వారములవరకు కాంప్లిమెంటరీలు లేవు.
3వ వారం లక్ష్మీటాకీస్-(వరంగల్)
—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by K. Narotham Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)